Sweken
WE ARE HIRING !!
POWER BI SPECIALIST
DATA ANALYST
INTERESTED CANDITATES PLEASE SEND YOUR RESUME TO MAIL: careers@sweken.com PH: 9100986585

VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM

Postal Registration No. VSP / 96/ 2024 - 26.
visit: www.visakhasamacharam.com

విశాఖ సమాచారమ్

విలేఖరులు కావలెను
విశాఖపట్నం, విజయనగరం, పార్వతీపురం, శ్రీకాకుళం, పాలకొండ పట్టణాలకు విలేఖరులు కావలెను.
మేనేజర్
విశాఖ సమాచారమ్
సెల్: 7013785256, 9959867303

RNI No.52722/90 సంపుటి : 35 సంచిక : 130 విశాఖపట్నం, 1 మార్చి 2025 శనివారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00

రూ. 48,340 కోట్లతో
వ్యవసాయ బడ్జెట్

◆ స్వర్ణాంధ్ర లక్ష్యంగా అడుగులేస్తున్నాం: మంత్రి అచ్చెన్నాయుడు ◆ ఉచిత వ్యవసాయ విద్యుత్ కు రూ. 12,773 కోట్లు

శాసనసభలో వ్యవసాయ బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన మంత్రి అచ్చెన్నాయుడు

అమరావతి, (విశాఖ సమాచారమ్):- ఏపీ అసెంబ్లీలో 2025-26 ఆర్థిక సంవత్సరానికి రాష్ట్ర వ్యవసాయ మంత్రి అచ్చెన్నాయుడు వ్యవసాయ బడ్జెట్ ను ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా అచ్చెన్నాయుడు మాట్లాడుతూ... స్వర్ణాంధ్ర లక్ష్యంగా ముందుకు అడుగులు వేస్తున్నామని చెప్పారు. ప్రకృతి వ్యవసాయంపై దృష్టి సారించామని తెలిపారు. వరిని ప్రోత్సహించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు చెప్పారని అన్నారు. 11 పంటలను గ్రోత్ ఇంజన్లుగా పరిగణిస్తున్నామని, ఆ పంటలను అభివృద్ధి

(మిగతా 2లో)

రూ. 3.22 లక్షల కోట్లతో
ఏపీ వార్షిక బడ్జెట్

- రెవెన్యూ వ్యయం రూ.2,51,162 కోట్లు
- మూలధన వ్యయం అంచనా రూ.40,635 కోట్లు
- రెవెన్యూ లోటు రూ. 33,185 కోట్లు,
- ద్రవ్య లోటు రూ.79,926 కోట్లు
- కూటమి ప్రభుత్వంలో తొలిసారి పూర్తిస్థాయి బడ్జెట్

అమరావతి, (విశాఖ సమాచారమ్):- ఏపీ శాసనసభలో 2025-26 వార్షిక బడ్జెట్‌ను ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ ప్రవేశపెట్టారు. రూ.3.22 లక్షల కోట్లతో బడ్జెట్‌ను సభ ముందుకు తీసుకొచ్చారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత తొలిసారిగా పూర్తిస్థాయి బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. బడ్జెట్‌లో వ్యవసాయానికి రూ.48వేల కోట్లు కేటాయించారు. రెవెన్యూ వ్యయం రూ.2,51,162 కోట్లు, మూలధన వ్యయం అంచనా రూ. 40,635 కోట్లు, రెవెన్యూ లోటు రూ. 33,185 కోట్లు, ద్రవ్య లోటు రూ.79,926 కోట్లుగా అంచనా వేశారు. అన్నదాత సుఖీభవ కోసం రూ.6,300 కోట్లు, ఏపీ జీవనాడి అయిన పోలవరం ప్రాజెక్టు కోసం బడ్జెట్‌లో రూ.6,705 కోట్లు కేటాయించారు.

బడ్జెట్ ప్రవేశపెట్టిన అనంతరం పయ్యావుల మాట్లాడుతూ.. రాష్ట్ర రుణ సామర్థ్యం సున్నాకు చేరుకుందని.. అప్పు తీసుకొనే శక్తి లేని ఏకైక రాష్ట్రంగా ఏపీ మిగిలిందని అన్నారు. అయినప్పటికీ సీఎం చంద్రబాబు స్ఫూర్తితో బడ్జెట్ రూపొందించినట్లు చెప్పారు. 2014-19 మధ్య రాష్ట్రం రెండంకెల వృద్ధి సాధించిందన్నారు. సవాళ్లను ఎదుర్కోవడంలో చంద్రబాబు.. ఆయనకు ఆయనే సాటి అని అన్నారు. రాష్ట్ర విభజన కారణంగా రాజధానిని కోల్పోయిన ఏపీకి అమరావతిని ప్రజా రాజధానిగా చేసుకునున్నామన్నారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా అమరావతి పనులు పెద్దఎత్తున

(మిగతా 2లో)

కష్టాల్లోనూ మంచి
బడ్జెట్ ఇచ్చాం

- దీన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లే బాధ్యత మీదే
- ఎమ్మెల్యేలకు సీఎం చంద్రబాబు దిశానిర్దేశం



అమరావతి, (విశాఖ సమాచారమ్):- కష్టాల్లో కూడా మంచి బడ్జెట్‌ను ప్రజలకు అందిస్తున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

(మిగతా 2లో)

ఉదయం 7 గంటల నుంచి పింఛన్ల పంపిణీ

అమరావతి, (విశాఖ సమాచారమ్):- ఎన్టీఆర్ భరోసా పథకం కింద ప్రతి నెలా ఒకటో తేదీన జరుగుతోన్న సామాజిక భద్రత పింఛన్ల పంపిణీలో రాష్ట్ర ప్రభుత్వం వెసులుబాటు కల్పించింది. తెల్లవారు జామునే పంపిణీ చేయాలని ఎక్కడా నిబంధనలు ప్రభుత్వం పెట్టకున్నా...చాలా జిల్లాల్లో అధికారుల ఒత్తిడి మేరకు 4, 5 గంటల నుంచి ప్రారంభిస్తున్నారు. దీంతో గ్రామ, వార్డు సచివాలయాల ఉద్యోగులతో పాటు లబ్ధిదారులు కూడా ఇబ్బందులు పడుతున్నారు. దీన్ని గుర్తించిన ప్రభుత్వం ఉదయం 7 గంటలకు పంపిణీ ప్రారంభించాలని జిల్లా అధికారులను ఆదేశించింది. ఆ సమయానికి మాత్రమే యాప్ పనిచేసేలా మార్పులు చేసింది. ఇదేకాకుండా లబ్ధిదారుల ఇళ్ల వద్ద నుంచి 300 మీటర్ల కంటే ఎక్కువ దూరంలో పంపిణీ చేస్తుంటే ఏ కారణంతో అలా చేయాల్సి వచ్చిందో వెంటనే నమోదు చేసేలా మార్పులు చేశారు. ఆసుపత్రులు, వృద్ధాశ్రమాలు, పాఠశాలలు, కళాశాలల్లో ఉన్న దివ్యాంగ విద్యార్థులకు, ఉపాధి హామీ పని ప్రదేశంలో, బంధువుల ఇళ్ల వద్ద పింఛను పంపిణీ చేసినా నమోదుకు అవకాశం కల్పించింది. మరోవైపు ప్రభుత్వ సందేశాన్ని లబ్ధిదారులకు తెలిపేందుకు 20 సెకన్ల ఆడియో యాప్‌లో ప్లే చేయనున్నారు. లబ్ధిదారుల వివరాలు నమోదు చేసిన వెంటనే ఇది ఆటోమెటిక్‌గా ప్లేకానుంది. ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ నేపథ్యంలో దీన్ని మార్చి 1వ తేదీన చిత్తూరు, కర్నూలు జిల్లాల్లో పైలెట్‌గా ప్రారంభించనున్నారు. ఆ తర్వాత రాష్ట్రవ్యాప్తంగా విస్తరిస్తారు.

ప్రభుత్వ స్కూళ్లకు ఉచిత విద్యుత్

- చదువుకునే ప్రతి బిడ్డకు తల్లికి వందనం
- అమరావతిలో రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ కు నిర్ణయం
- మంత్రి నారా లోకేష్ చొరవతో ప్రభుత్వ విద్యకు మహర్దశ

అమరావతి, (విశాఖ సమాచారమ్):- రాష్ట్రంలో రానున్న అయిదేళ్ల లో ఏపీ మోడల్ ఎడ్యుకేషన్ లేదా నూతన పనరులు, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ సంకల్పాన్ని సాకారం చేసే దిశగా కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తోంది. రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ తాజాగా శాసనసభలో ప్రవేశపెట్టిన బడ్జెట్ లో ప్రభుత్వ విద్యారంగానికి ఊతమిచ్చే పలు కీలక నిర్ణయాలు ప్రకటించారు. రాష్ట్రంలోని 44వేల పైచిలుకు ప్రభుత్వ పాఠశాలలకు ఉచితంగా విద్యుత్ అందించాలని ప్రభుత్వం విప్లవాత్మకమైన నిర్ణయం తీసుకుంది. దీనిద్వారా స్థానిక నంస్థలపై భారం తగ్గడమేగాక ఉపాధ్యాయులు స్నేహపూర్వక వాతావరణంతో బోధన చేయడానికి ఈ నిర్ణయం దోహదపడుతుంది. టీచర్లు, విద్యార్థులపై వత్తిడి తగ్గి మెరుగైన ఫలితాల సాధనకు ఊతమిస్తుంది.

సూపర్ - 6 అమలులో భాగంగా ఇచ్చిన మాట ప్రకారం 2025-26 విద్యాసంవత్సరం నుంచే తల్లికి వందనం పథకాన్ని అమలు చేయాలని నిర్ణయించారు. 1 నుంచి 12వ తరగతి వరకు చదువుకునే ప్రతి విద్యార్థికి ఈ పథకం కింద రూ.15వేల చొప్పున అందజేస్తారు. సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యామిత్ర పథకం ద్వారా రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్య సభ్యసించే 35.69లక్షల మంది విద్యార్థులకు ఉచితంగా యూనిఫాలు, బూట్లు, పుస్తకాలు, టౌక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం కింద నన్నబియ్యంతో వాణ్యమైన భోజనం అందజేయనున్నారు. పాఠశాల విద్యకు గత ఏడాది బడ్జెట్ లో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం రూ.29,909 కోట్లు కేటాయించగా, ఈ ఏడాది బడ్జెట్ లో కూటమి ప్రభుత్వం 31,805 కోట్లు కేటాయించింది. రిజర్వ్ ఓరియంటెడ్

(మిగతా 2లో)

పారిశ్రామిక ప్రాంతాల్లో మౌలిక వసతులకు ప్రాధాన్యం

- ఆటోనగర్ లో వాహనాల పార్కింగ్ కోసం ప్రత్యేక స్థలం గుర్తించాలి
- డీఐఈపీసీ సమావేశంలో జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):- జిల్లాలోని పారిశ్రామిక ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇస్తూ.. ఔత్సాహికులకు సంపూర్ణ సహకారం అందించాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం సాయంత్రం కలెక్టరేట్ మీటింగు హాలులో జరిగిన జిల్లా ఇండస్ట్రియల్ ఎగుమతి ప్రోత్సాహక కమిటీ (డీఐఈపీసీ) సమావేశంలో ఆయన పలు అంశాలపై చర్చించారు. అన్ని రకాల సాంకేతిక అంశాలపై అధికారులు అవగాహన కలిగి ఉండాలని, పరిశ్రమల స్థాపనకు ముందుకు వచ్చే వారికి అన్ని విధాలుగా సహకారం అందించాలని సూచించారు. సమావేశంలో భాగంగా గతంలోని అజెండా అంశాలపై తీసుకున్న చర్యల గురించి జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ వి. ఆదిశేషు వివరించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో నూతన పరిశ్రమల స్థాపనకు అనువైన మౌలిక సదుపాయాలను మెరుగుపరచడంతో పాటు నూతన ఆవిష్కరణలను ప్రోత్సహించే లక్ష్యంతో అధికారులు పారిశ్రామిక రంగాన్ని బలోపేతం చేయాలన్నారు. జిల్లాలో ఉన్న వనరులను సద్వినియోగం చేసుకుంటూ పారిశ్రామికంగా అభివృద్ధి పథంలో నడిపేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. గాజువాక, ఆటోనగర్ వద్ద గల రోడ్ ఓవర్ బ్రిడ్జి(ఆర్.వో.బి.), పెదగంట్యాడ, అగనంపూడి, ఆటోనగర్లలో ఫ్లాట్ ఫ్యాక్టరీ కాంప్లెక్స్, పీఎం విశ్వకర్మ యోజన పథకం తదితర అంశాలపై సుదీర్ఘంగా చర్చించిన ఆయన పలు అంశాలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. నిర్మాణాలకు, పరిశ్రమల నిర్వహణకు అవసరమైన నీటి వనరులను సమకూర్చాలని, సొసైటీ భవనాల నిర్మాణానికి తగిన చర్యలు తీసుకోవాలని చెప్పారు. భూ సేకరణ, సింగిల్ విండో క్లియరెన్స్ అంశాల్లో వేగం పెంచాలని అధికారులను ఆదేశించారు. ఎంఎస్ఎంఈ సెక్టార్ల ఏర్పాటులో చురుగ్గా వ్యవహరించాలన్నారు. కోర్టు కేసులు, ఆక్రమణల విషయంలో అప్రమత్తంగా ఉండాలని, నిర్ణీత సమయంలో

(మిగతా 2లో)

ఇది దగా బడ్జెట్

వైసీపీ నేత బొత్స సత్యనారాయణ ధ్వజం

అమరావతి, (విశాఖ సమాచారమ్):- ఏపీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన 2025-26 వార్షిక బడ్జెట్ అత్యంత పర నిందలు ఉందని మాజీ మంత్రి, వైసీపీ ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ విమర్శించారు. గత ప్రభుత్వాన్ని దూషించడం.. సీఎం చంద్రబాబు, లోకేష్ ను పొగడటంతోనే బడ్జెట్ ప్రసంగం సరిపోయిందన్నారు. "నేను మూడు సందర్భాలు మంత్రిగా పనిచేసిన కాలంలో ఇంతటి స్వీయ భజనలు చేసుకోవడం చూడలేదు. కూటమి ప్రభుత్వ ఏర్పాటు క్రమంలో వారి పార్టీలు ఇచ్చిన ఎన్నికల హామీలు సూపర్ సిక్స్ హామీలను ప్రభుత్వం విస్మరించింది. కూటమి ప్రభుత్వం ప్రజలను వంచించింది. బడ్జెట్ ద్వారా అన్ని వర్గాల ప్రజలను మోసం చేశారు" అని ధ్వజమెత్తారు. మహిళలకు ఆర్థిక సహాయం, రైతు భరోసాలకు కోటాయింపులు చూస్తే అరకొరగా ఉన్నాయి. అమ్మకు వందనం పథకానికి కూడా కేటాయింపులు సక్రమంగా లేవు.. మహిళలకు ఉచిత బస్ ప్రయాణం ఊసే లేదు.. నిరుద్యోగ భృతి విస్మరించారని విమర్శించారు. గిట్టుబాటు ధరలేక రైతులు అవస్థలు పడుతున్నారని, ధరల స్థిరీకరణ కోసం వైసీపీ హయాంలో రూ.3వేల కోట్లు కేటాయిస్తే కూటమి ప్రభుత్వం కేవలం రూ.300 కోట్లు మాత్రమే ఇచ్చిందని బొత్స ఆగ్రహం వ్యక్తం చేశారు.

కూటమి ఇచ్చిన వాగ్దానాల్లో అరకొరగా ఒకటి రెండు తప్ప ఏమీ చేయలేదని.. మహిళలకు 15 వందలు, విద్యార్థులకు 15 వేలు, రైతుకు 20 వేలు కేటాయిస్తామని హామీ ఇచ్చాని, కేటాయింపులు మాత్రం అరకొరగా ఉన్నాయని పేర్కొన్నారు. 81లక్షల మంది విద్యార్థులు ఉంటే 12వేల కోట్లు కావాలని.. కానీ 9400 కోట్లు కేటాయించారన్నారు. మిగిలినవి ఏ విధంగా ఇస్తారు. ఎక్కడ సేకరిస్తారో చెప్పలేదన్నారు. 50 లక్షల మందికి గత ప్రభుత్వంలో రైతుభరోసా ఇచ్చామని బొత్స గుర్తుచేశారు. అన్నదాత సుఖీభవ ఇస్తే రూ.12 వేల కోట్లు కావాలన్నారు. మిర్చి రైతుల సమస్య పై పోరాటం చేస్తే జగనపై కేసు పెట్టారు. ఒక్కో కిలో, ఒక్క క్వింటా. ఒక్క బస్తా అయినా కొన్నారా?. ఎంత సేపు పొగడుకోవడం తప్ప రైతుల సమస్యలను పట్టించుకోవడం లేదన్నారు.

(మొదటి పేజీ తరువాయిలు)

రూ. 48,340 కోట్లతో వ్యవసాయ బడ్జెట్

చేస్తున్నామని చెప్పారు. వ్యవసాయంలో వృద్ధిరేటు 22.86 శాతంగా నమోదయిందని తెలిపారు. రాయితీపై విత్తన పంపిణీ పథకానికి ప్రత్యేక కేటాయింపులు చేస్తున్నామని చెప్పారు. రూ. 48,340 కోట్లతో వ్యవసాయ బడ్జెట్ ను ప్రవేశపెడుతున్నట్లు తెలిపారు. గత ప్రభుత్వం బకాయి పెట్టిన రూ. 120 కోట్ల విత్తన రాయితీలను తమ ప్రభుత్వంలో చెల్లించామని చెప్పారు. 35.8 లక్షల మెట్రిక్ టన్నుల ఎరువు సరఫరా చేశామని తెలిపారు. ప్రకృతి వ్యవసాయంపై అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని అచ్చెన్న చెప్పారు. ఎరువుల నిర్వహణకు రూ. 40 కోట్లు, ప్రకృతి వ్యవసాయం ప్రోత్సాహానికి రూ. 61 కోట్లు, వ్యవసాయ యంత్రాల రాయితీకి రూ. 139 కోట్లు కేటాయించామని, డ్రోన్ల రాయితీకి రూ. 80 కోట్లు కేటాయించామని వివరించారు. 875 కిసాన్ డ్రోన్ వ్యవసాయ యాంత్రీకరణ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. విత్తన రాయితీకి రూ. 240 కోట్లు, వ్యవసాయ యాంత్రీకరణకు రూ. 219 కోట్లు, అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ అమలుకు రూ. 9,400 కోట్లు, ఉచిత పంటల బీమా కోసం రూ. 1,023 కోట్లు కేటాయించినట్లు వెల్లడించారు.

ఉద్యానవన శాఖకు రూ. 930 కోట్లు, సహకార శాఖకు రూ. 239 కోట్లు, ధరల స్థిరీకరణ నిధికి రూ. 300 కోట్లు, పట్టు పరిశ్రమ అభివృద్ధికి రూ. 92 కోట్లు, 2 లక్షల టన్నుల ఎరువుల బఫర్ స్టాక్ నిర్వహణకు రూ. 40 కోట్లు, పశు సంవర్ధక శాఖకు రూ. 1,112 కోట్లు, ఉచిత వ్యవసాయ విద్యుత్ పథకానికి రూ. 12,773 కోట్లు, మత్స్యరంగం అభివృద్ధికి రూ. 540 కోట్లు, ఎన్టీఆర్ జలసిరి కోసం రూ. 50 కోట్లను కేటాయించినట్లు తెలిపారు.

రూ. 3.22 లక్షల కోట్లతో ఏపీ వార్షిక బడ్జెట్

చేపడతామని చెప్పారు. మహారాష్ట్రకు ముంబయి, తెలంగాణకు హైదరాబాద్ ఎంత ముఖ్యమో.. మనకూ అమరావతి అంతే ముఖ్యమన్నారు. ప్రధాని మోదీ సహకారంతో ముంబయి, హైదరాబాద్ నగరాలకు సరితూగేలా అమరావతిని అభివృద్ధి చేస్తామని పయ్యావుల వెల్లడించారు.

బడ్జెట్‌లో కేటాయింపులు ఇలా

నైపుణ్యాభివృద్ధి శిక్షణ శాఖకు రూ.1,228 కోట్లు
పాఠశాల విద్యాశాఖకు రూ.31,805 కోట్లు
ఉన్నత విద్యకు రూ.2,506 కోట్లు
ఎస్సీల సంక్షేమానికి రూ.20,281 కోట్లు
ఎస్టీల సంక్షేమానికి రూ.8,159 కోట్లు
బీసీల సంక్షేమానికి రూ.47,456 కోట్లు
అల్పసంఖ్యాక వర్గాల కోసం రూ.5,434 కోట్లు
మహిళా శిశు సంక్షేమం, దివ్యాంగులు, వృద్ధుల సంక్షేమం కోసం రూ.4,332 కోట్లు
వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమానికి రూ.19,264 కోట్లు
పంచాయతీ రాజ్ శాఖకు రూ.18,847 కోట్లు
పురపాలక, పట్టణాభివృద్ధి శాఖకు రూ.13,862 కోట్లు
గృహ నిర్మాణ శాఖకు రూ.6,318 కోట్లు
జలవనరుల శాఖకు రూ.18,019 కోట్లు
పరిశ్రమలు, వాణిజ్య శాఖకు రూ.3,156 కోట్లు
ఇంధన శాఖకు రూ.13,600 కోట్లు
ఆర్‌అండ్‌బీకి రూ.8,785 కోట్లు
యువజన, పర్యాటక, సాంస్కృతిక శాఖకు రూ.469 కోట్లు
గృహ మంత్రిత్వ శాఖకు రూ.8,570 కోట్లు
తెలుగు భాష అభివృద్ధి, ప్రచారం కోసం రూ.10 కోట్లు
మద్యం, మాదక ద్రవ్యాల రహిత రాష్ట్రం కోసం నవోదయం 2.0 కార్యక్రమానికి రూ.10 కోట్లు
జల్ జీవన్ మిషన్ కోసం రూ.2,800 కోట్లు
వ్యవసాయ అనుబంధ రంగాలకు రూ.13,487 కోట్లు
పౌరసరఫరాల శాఖకు రూ.3,806 కోట్లు
తల్లికి వందనం కోసం రూ.9,407 కోట్లు (2025-26 విద్యా సంవత్సరం నుంచి అమలు)
ఎన్టీఆర్ భరోసా పింఛన్ల కోసం రూ.27,518 కోట్లు
ఆర్జీజనిస్ కోసం రూ.101 కోట్లు
దీపం 2.0 పథకానికి రూ.2,601 కోట్లు
మత్స్యకార భరోసాకు రూ.450 కోట్లు
స్వచ్ఛాంధ్ర కోసం రూ.820 కోట్లు
డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకానికి రూ.3,486 కోట్లు
ఆదరణ పథకానికి రూ.1000 కోట్లు

కష్టాల్లోనూ మంచి బడ్జెట్ ఇచ్చాం

పేర్కొన్నారు. అసెంబ్లీలో బడ్జెట్ ప్రవేశపెట్టిన అనంతరం పార్టీ ఎమ్మెల్యేలతో అసెంబ్లీ కమిటీ హాలులో చంద్రబాబు అధ్యక్షతన టీడీఎల్పీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. వైసీపీ పాలనలో ఆర్థిక విధ్వంసం జరిగిందని చెప్పారు. ఈ బడ్జెట్‌ను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకు వెళ్లే బాధ్యత ఎమ్మెల్యేలదేనని పేర్కొన్నారు. కొత్తగా వచ్చిన ఎమ్మెల్యేలు అవగాహన పెంచుకోవాలని సూచించారు. వచ్చే ఎన్నికల్లో టిక్కెట్ దక్కాలంటే మీ పని తీరులో మార్పు రావాలని సూచించారు. మళ్లీ సభకు రావాలనే భావనతోనే ఎమ్మెల్యేలు పనిచేయాలన్నారు. సంక్షేమానికి, అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తూ బడ్జెట్‌ను రూపొందించామని తెలిపారు. ఎంపీలు, ఎమ్మెల్యేలకు సమన్వయం ఉండాలని సూచించారు. ఎక్కడ గ్రూపులకు తావులేదని, ఏవేధాలు సహించను అని చంద్రబాబు హెచ్చరించారు.

జగన్ తో జాగ్రత్త..

సీఎం చంద్రబాబు టీడీఎల్పీ సమావేశంలో ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జగన్ తో జాగ్రత్తగా ఉండాలని... జగన్ కుట్రల పట్ల పూర్తి అప్రమత్తంగా ఉండాలని దిశానిర్దేశం చేశారు. వివేకా హత్య, కోడికత్తి డ్రామాల నెపం మనపై వేశారని, అనాడు మనం అప్రమత్తంగా లేక ఎన్నికల్లో నష్టపోయామని వివరించారు. అప్పటి ఇంటెలిజెన్స్ వ్యవస్థ కూడా ఆ కుట్రలను పసిగట్టలేకపోయిందని చంద్రబాబు వ్యాఖ్యానించారు.

ప్రభుత్వ స్కూళ్లకు ఉచిత విద్యుత్

విద్యావ్యవస్థపై ప్రభుత్వం దృష్టిసారించింది. ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ వంటి అధునాతన టెక్నాలజీపై ప్రాధాన్యాలు తీసుకురావడానికి సర్కారు చర్యలు చేపడుతోంది.

ఇక ఉన్నత విద్యలో ఇన్నోవేషన్, రీసెర్చికి ప్రాధాన్యతనిస్తూ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. భవిష్యత్ సవాళ్లకు విద్యార్థులను సిద్ధం చేసి, ఏపి విద్యార్థులు అంతర్జాతీయ స్థాయి అవకాశాలను అందిపుచ్చుకునే విధంగా తీర్చిదిద్దేందుకు అమరావతిలో రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. దీని ద్వారా నవీన అవిష్కరణలను ప్రోత్సహించడంతో స్టార్టప్ లకు సహకారం అందిస్తారు. రాష్ట్రంలోని అయిదు జోనల్ కేంద్రాలను దీంతో అనుసంధానిస్తారు. అభివృద్ధి చెందుతున్న సాంకేతికతలో నైపుణ్యాభివృద్ధికి ఇన్నోవేషన్ హబ్ కంప్లెంట్ ల సేకరణ మరియు వాటి పరిష్కార మార్గములను తక్షణమే పరిష్కరించే విధానాలను అభివృద్ధి గురించి ట్రాయ్ అప్ గురించి టవర్స్ పై జరుగుతున్న మోసాలు గురించి అవగాహన కల్పించారు.జివి మనోజ్ కుమార్ మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలోజరుగుతున్నటువంటి సైబర్ నేరాలపై అవగాహన కల్పిస్తూ వాటి బారిన పడకుండా వినియోగ దారులు తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించినారు టెలికం టవర్స్ పై ప్రజలకు ఉన్న అపోహలను తొలగించి టెలికం టవర్స్ నుంచి విడుదలైన రేడియేషన్ గురించి అవగాహన కల్పించినారు.

కళాశాల చైర్మన్ దాడి రత్నాకర్ మాట్లాడుతూ బివిఎన్ఎన్ఎల్ నెట్వర్క్ నుంచి ఈ సిమ్ లను విడుదల చేయవలసిందిగా ప్రాంతంలో నుంచి కూడా అన్ని నెట్వర్క్ లో వాళ్ళ కూడా సిగ్నల్ అందే విధంగా టవర్లను ఏర్పాటు చేసి తమ వంతు ప్రయత్నం చేయవలసిందిగా కోరారు.జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా బేసిక్ సైన్సు విభాగాధిపతి డాక్టర్ పి పవిత్ర గారు మాట్లాడుతూ సర్ సివి రామన్ "కాంతి పరిక్షేపన: నియమం కనుగొన్న రోజున ఈ జాతీయ సైన్స్ దినోత్సవాన్ని వేడుకగా జరుపుకుంటాము సైన్స్ యొక్క మౌలిక నియమాలు మరియు వాటి యొక్క ఉపయోగాలు ఇంజనీరింగ్ కళాశాలలో అభ్యాసన విధానాలతో అనుసంధానించి వివరించడమైనది . ఇందులో భాగంగా విద్యార్థులతో "వికసిత్ భారత్ కోసం విజ్ఞానం మరియు వినూత్నతలో గ్లోబల్ నాయకత్వానికి భారత యువతను శక్తివంతం చేయడం" నియమాన్ని అనుసరించి వివిధ రకాల ప్రయోగాత్మక నమూనాలను విద్యార్థుల ప్రదర్శించారు.ఈ కార్యక్రమంలో సిహెచ్ బిక్షం, ఎస్ అర్ ఓ ట్రాయ్ రీజనల్ ఆఫీస్, హైదరాబాద్ ,ట్రాయ్ ఆర్ ఓ హైదరాబాదు సి ఉదయ్ కుమార్ , మరియు అన్ని టెలికం ఆపరేటర్స్ ఎయిర్టెల్, బివిఎన్ఎన్ఎల్, ఆర్జెఐఎల్, కంపెనీ ప్రతినిధులు, విద్యార్థులు ,కళాశాల అధ్యాపకులు ,వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ జె గణేష్ ప్రసాద్ రెడ్డి పాల్గొన్నారు.

విద్యార్థులకు ఉచిత బస్సు పాస్‌లు

ఆర్టీసీ బస్సుల్లో విద్యార్థులకు ఉచిత ప్రయాణం కల్పించే అంశంపై కూడా ప్రభుత్వం దృష్టిసారించింది. ఈ విద్యా సంవత్సరం నుంచే ఉచిత బస్సు పాస్‌లు ఇవ్వాలని నిర్ణయించింది. ఇందుకు సంబంధించి ఆర్టీసీ ఎండీ ద్వారకా తిరుమలరావుతో రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి చర్చించారు. ఈ ఏడాది 5 లక్షల మంది విద్యార్థులకు ఉచిత బస్సు పాస్‌లు ఇవ్వాలని ప్రతిపాదించారు. వచ్చే ఏడాది 10 లక్షల మందికి, ఆ తర్వాత ఏడాది 15 లక్షల మందికి ఉచిత బస్సు పాస్‌లు ఇవ్వాలని ప్రతిపాదించారు.

మళ్లీ డిసిప్లినరీ ఎడ్యుకేషన్, పరిశోధన, పాలిటెక్నిక్ లో క్రెడిట్ ఆధారిత వ్యవస్థ, అధునాతన తరగతి గదులు, ప్రయోగశాలలు, డిజిటల్ లైబ్రరీల ఏర్పాటుతో మన విద్యార్థులను అంతర్జాతీయ ప్రమాణాలకు దీటుగా తయారుచేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇందులోభాగంగా బడ్జెట్ లో ఉన్నత విద్యకు రూ.2,506 కోట్లు కేటాయించడమేగాక నైపుణ్యాభివృద్ధి, శిక్షణశాఖలకు మరో రూ.1228 కోట్లు కేటాయించారు. దేశంలోనే తొలిసారిగా ఏపి ప్రభుత్వం నైపుణ్య గణనకు శ్రీకారం చుట్టింది. మారుతున్న కాలానికి అనుగుణంగా పరిశ్రమల అవసరాలను తీర్చేందుకు రాష్ట్రంలోని 83 ప్రభుత్వ ఐటిఐలలో స్కిల్ హబ్ లను ప్రభుత్వం ఇప్పటికే ఏర్పాటుచేసింది. ప్రధానమంత్రి జన్ వికాస్ కార్యక్రమం కింద ప్రత్యేకించి బిసి విద్యార్థుల కోసం 4 కొత్త పారిశ్రామిక శిక్షణా సంస్థలను బడ్జెట్ లో ప్రతిపాదించారు.

పారిశ్రామిక ప్రాంతాల్లో మౌలిక వసతులకు ప్రాధాన్యం

చర్యలు తీసుకోవాలని చెప్పారు.

వాహనాల పార్కింగ్ కు, ఆర్టీసీ బస్సులు నడిపేందుకు చర్యలు

సమావేశంలో భాగంగా ఐలా ప్రతినిధులు, పారిశ్రామిక వేత్తలు ఆటోనగర్, ఐటీ హిల్స్ వద్ద కావల్సిన సదుపాయాలపై కలెక్టరుకు నివేదించారు. ఆటోనగర్ లో వాహనాల పార్కింగ్ కు చాలా ఇబ్బంది అవుతుందని, బయట నుంచి ప్రయివేటు వాహనాలు వచేస్తున్నాయని వాటిని తనిఖీ చేసేందుకు పోలీస్ సాయంతో చెక్ పోస్టులు పెట్టాలని, అదనపు పార్కింగ్ స్థలం కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. సానుకూలంగా స్పందించిన కలెక్టర్ చర్యలు చేపట్టాల్సిందిగా సంబంధిత అధికారులను ఆదేశించారు. చెక్ పోస్టుల కోసం పోలీస్ అధికారులకు లేఖ రాయాలని పరిశ్రమల శాఖ అధికారికి సూచించారు. ఆటోనగర్, ఐటి హిల్స్ ప్రాంతాలకు ఉద్యోగులు చేరుకునేందుకు వీలుగా ప్రత్యేక ఆర్టీసీ సర్వీసులు నడపాలని ఆర్టీసీ ఆర్.ఎం.ను ఆదేశించారు.

సమావేశంలో పరిశ్రమల శాఖ జీఎం ఆదిశేషు, విశాఖపట్టణం ఆర్డీవో పి. శ్రీలేఖ, ఐలా ప్రతినిధులు, పారిశ్రామికవేత్తలు, ఇతర విభాగాల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

పర్యాటక రంగానికి బడ్జెట్ లో కేటాయింపులు సంతృప్తికరం

మంత్రి కందుల దుర్గేష్



అమరావతి, (విశాఖ సమాచారం):- రాష్ట్ర పునర్నిర్మాణం, అభివృద్ధి, సంక్షేమానికి ఊతమిచ్చేలా బడ్జెట్ ఉందని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. 2025-26 సంవత్సరం బడ్జెట్ కేటాయింపుల్లో పర్యాటక రంగం అభివృద్ధిపై కూటమి ప్రభుత్వం ప్రత్యేక దృష్టిసారించిందని తెలిపారు. శుక్రవారం రాష్ట్ర అసెంబ్లీలో ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ ప్రవేశపెట్టిన బడ్జెట్ లో యువజన, పర్యాటక, సాంస్కృతిక శాఖకు రూ. 469 కోట్లు కేటాయింపులు చేయడంపై హర్షం వ్యక్తం చేశారు. పర్యాటక, అతిథ్య రంగాల్లో ఉద్యోగాల కల్పనపై కూటమి ప్రభుత్వం దృష్టిసారించిందని తెలిపారు. రాష్ట్ర అర్థికాభివృద్ధికి పర్యాటక రంగం చోదక యంత్రంగా పని చేయనుందన్నారు. ఆర్థిక ప్రగతిలో పర్యాటక రంగానికి క్రమక్రమంగా ప్రాధాన్యత పెరుగుతోందని, అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతూ విస్తృతంగా ఉపాధి కల్పిస్తున్న ఏకైక రంగం పర్యాటక రంగం అని ఈ సందర్భంగా మంత్రి దుర్గేష్ అన్నారు. స్థూల జాతీయోత్పత్తికి పర్యాటక రంగం ఊతమిస్తుందని వెల్లడించిన మంత్రి కందుల దుర్గేష్ ఏపీని పర్యాటకుల గమ్యస్థానంగా తీర్చిదిద్దడంపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నామన్నారు. ఈ క్రమంలో పర్యాటక స్థలాల్లో మౌలిక వసతుల మెరుగుపై దృష్టి పెట్టామన్నారు. అఖండ గోదావరి, గండికోట వంటి ఐకానిక్ పర్యాటక ప్రాజెక్టులతో రాష్ట్ర ఖ్యాతి మరింత పెరుగనుందన్నారు. ఈ సందర్భంగా అఖండ గోదావరి, గండికోట ప్రాజెక్టులకు నిధులు కేటాయించినందుకు కేంద్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. భవిష్యత్ లో పర్యాటక రంగానికి కేంద్ర ప్రభుత్వం మరింత సహకారం అందిస్తుందని మంత్రి కందుల దుర్గేష్ అభిప్రాయం వ్యక్తం చేశారు. బడ్జెట్ లో అభివృద్ధి, సంక్షేమానికి కూటమి ప్రభుత్వం పెద్దపీట వేయడం సంతోషకరమని, ఎన్నికల మేనిఫెస్టో అమలు చేసే లక్ష్యంగా బడ్జెట్ కేటాయింపులు జరపడం అనందించదగ్గ విషయమని ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ వెల్లడించారు.

తెలుగు భాష ప్రాశస్త్యాన్ని తరతరాలకు అందించాలన్న సదుద్దేశంతో తెలుగు భాషాభివృద్ధి ప్రచార కోసం బడ్జెట్ లో ప్రత్యేక నిధుల కేటాయింపు సంతోషకరమని మంత్రి దుర్గేష్ అన్నారు. తెలుగు భాష వికాసం కోసం కూటమి ప్రభుత్వం శ్రద్ధ వహిస్తూ దనదానికి ప్రత్యేక కేటాయింపులే నిదర్శనమని వివరించారు. భాషా, కళా సాంస్కృతిక వైభవం పట్ల కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందనడానికి ఈ కేటాయింపులే తార్కాణమని ఈ సందర్భంగా మంత్రి దుర్గేష్ వెల్లడించారు. గత ప్రభుత్వం తెలుగును చిన్నచూపు చూడటం, విస్మరించడం బాధాకరమని ఆరోపించారు. కూటమి ప్రభుత్వం తెలుగు భాష పరిరక్షణకు కట్టుబడి ఉండటం అందులో భాగంగా తెలుగు భాషాభివృద్ధికి పెద్దపీట వేయడం ఆనందంగా ఉందన్నారు. కూటమి ప్రభుత్వంలో తెలుగు వెలుగుతుందని మంత్రి దుర్గేష్ ధీమా వ్యక్తం చేశారు.

డ్రైవ్ లో టెలికాం వినియోగదారుల అవగాహన సదస్సు

అనకాపల్లి, (విశాఖ సమాచారం):- జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా టెలికాం రెగ్యులేటరీ అథారిటీ ఆఫ్ ఇండియా ట్రాయ్ రీజనల్ ఆఫీస్ హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో దాడి ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ వారి సహకారంతో టెలికాం వినియోగదారుల అవగాహన సదస్సు ను దాడి ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాల నందు శుక్రవారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వి ఎస్ రాజు, ఐ టి ఎస్ , జాయింట్ అడ్వైజర్ ట్రాయ్, రీజనల్ ఆఫీస్ ,హైదరాబాద్, జి.వి మనోజ్ కుమార్, ఐ టి ఎస్ డైరెక్టర్ డి వో టి విజయవాడ, వారు విచ్చేశారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమమును ప్రారంభించారు. వి ఎస్ రాజు మాట్లాడుతూ ఇండియాలో టెలికాం రంగంలో సాధించిన అభివృద్ధి, వినియోగదారుల వాడకము నెట్వర్క్ లో వాళ్ళ కూడా సిగ్నల్ అందే విధంగా టవర్లను ఏర్పాటు చేసి తమ వంతు ప్రయత్నం చేయవలసిందిగా కోరారు.జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా బేసిక్ సైన్సు విభాగాధిపతి డాక్టర్ పి పవిత్ర గారు మాట్లాడుతూ సర్ సివి రామన్ "కాంతి పరిక్షేపన: నియమం కనుగొన్న రోజున ఈ జాతీయ సైన్స్ దినోత్సవాన్ని వేడుకగా జరుపుకుంటాము సైన్స్ యొక్క మౌలిక నియమాలు మరియు వాటి యొక్క ఉపయోగాలు ఇంజనీరింగ్ కళాశాలలో అభ్యాసన విధానాలతో అనుసంధానించి వివరించడమైనది . ఇందులో భాగంగా విద్యార్థులతో "వికసిత్ భారత్ కోసం విజ్ఞానం మరియు వినూత్నతలో గ్లోబల్ నాయకత్వానికి భారత యువతను శక్తివంతం చేయడం" నియమాన్ని అనుసరించి వివిధ రకాల ప్రయోగాత్మక నమూనాలను విద్యార్థుల ప్రదర్శించారు.ఈ కార్యక్రమంలో సిహెచ్ బిక్షం, ఎస్ అర్ ఓ ట్రాయ్ రీజనల్ ఆఫీస్, హైదరాబాద్ ,ట్రాయ్ ఆర్ ఓ హైదరాబాదు సి ఉదయ్ కుమార్ , మరియు అన్ని టెలికం ఆపరేటర్స్ ఎయిర్టెల్, బివిఎన్ఎన్ఎల్, ఆర్జెఐఎల్, కంపెనీ ప్రతినిధులు, విద్యార్థులు ,కళాశాల అధ్యాపకులు ,వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ జె గణేష్ ప్రసాద్ రెడ్డి పాల్గొన్నారు.

పోలీసుల్లో స్థైర్యం నింపిన బడ్జెట్ కేటాయింపులు

- హోంమంత్రి వంగలపూడి అనిత
- గతంలో ఎప్పుడూ లేనంతగా హోంశాఖకు రూ.8,570 కోట్లు

అమరావతి, (విశాఖ సమాచారం):- కూటమి ప్రభుత్వం తొలిసారిగా ప్రవేశపెట్టిన పూర్తిస్థాయి బడ్జెట్ అన్ని రంగాలకు తిరిగి ఊపిరిపోసిందని హోంమంత్రి వంగలపూడి అనిత వెల్లడించారు. గతంలో ఎప్పుడూ లేనంతగా హోంశాఖకు రూ.8,570 కోట్లు బడ్జెట్ లో కేటాయించడం పోలీసుల్లో స్థైర్యం నింపిందన్నారు. శాంతిభద్రతల బలోపేతంపై కూటమి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. పోలీస్ శాఖలో కనిన అవసరాలకు కూడా పైసా విదల్చుకుండా గత ప్రభుత్వంలో పోలీసు వ్యవస్థ నిర్వీర్యమైన విషయాన్ని ఆమె ఈ సందర్భంగా ప్రస్తావించారు. సామాన్యులు ప్రశాంతంగా బతకలేని విధంగా వైసీ జగన్ ఐదేళ్ల విధ్వంస పాలన సాగిందన్నారు.

సైబర్ నేరాలు విపరీతంగా పెరుగుతున్న నేపథ్యంలో వాటిని నియంత్రించడమే లక్ష్యంగా ప్రతి జిల్లాలో ఒక సైబర్ పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేస్తున్నట్లు హోంమంత్రి స్పష్టం చేశారు. గత ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి కారణంగా హోంశాఖలో పేరుకు పోయిన రూ.920 కోట్ల పెండింగ్ బకాయిలలో ఇప్పటికే రూ.250కోట్లు వెల్లించినట్లు హోంమంత్రి స్పష్టం చేశారు. 'గ్రూప్ పర్సనల్ యాక్సిడెంట్ ఇన్సూరెన్స్ పాలసీ'ని పునరుద్ధరించినట్లు పేర్కొన్నారు. 'ఎలైట్ యాంటి నార్కోటిక్స్ గ్రూప్ ఆఫ్ ల ఎన్ ఫోర్స్ మెంట్ (ఈగల్)' ఏర్పాటుకు బడ్జెట్ లో కేటాయింపులు జరిపినందుకు ముఖ్య మంత్రి నారాచంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఐ.టీ, విద్యా శాఖ మంత్రి లోకేశ్, ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ కు ఆమె కృతజ్ఞతలు తెలిపారు. పోలీస్ దళం ఆధునీకరణ పథకం (ఎం.ఓ.పి.ఎఫ్) కింద రూ.61.20 కోట్లను విడుదల చేసినట్లు హోంమంత్రి అనిత వివరించారు. గంజాయి రహిత రాష్ట్రంగా మార్చేందుకు 'నవోదయం 2.0' కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నట్లు ఆమె స్పష్టం చేశారు. పెట్రోలింగ్ సహా పటిష్ట నిఘా వ్యవస్థలో భాగంగా పోలీస్ వాహనాల కొనుగోలుకు బడ్జెట్ పెట్టడుట వేసిందన్నారు. అల్కాహల్ డీ-అడిక్షన్ సహా వ్యసనాలపై ప్రజలకు అవగాహన కార్యక్రమాలకు కూటమి ప్రభుత్వం రూ.10 కోట్లు కేటాయించిందన్నారు.

పాయకరావుపేట నియోజకవర్గ వ్యాప్తంగా మత్స్యకారులు అధికంగా ఉన్న నేపథ్యంలో మత్స్యకార భరోసా కోసం రూ. 450 కోట్లు కేటాయించడం పట్ల హోంమంత్రి సంతృప్తి వ్యక్తం చేశారు.

అసలైన సంక్షేమంతో పేద ప్రజలకు అండగా నిలబడేలా ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ బడ్జెట్ ప్రవేశపెట్టారన్నారు. తల్లికి వందనం కోసం రూ.9,407 కోట్లు, ఎన్టీఆర్ భరోసా పింఛన్ల కోసం రూ.27,518 కోట్లు, ఆర్జీజీఎస్ కోసం రూ.101 కోట్లు, దీపం 2.0 పథకానికి రూ.2,601 కోట్లు, మత్స్యకార భరోసాకు రూ.450 కోట్లు, స్వచ్ఛాంధ్ర కోసం రూ.820 కోట్లు, డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం పథకానికి రూ.3,486 కోట్లు, ఆదరణ పథకానికి రూ.1000 కోట్లు కేటాయించడమే అందుకు నిదర్శనమన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాలను గత ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు. కూటమి ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వ నిధులను విరివిగా తీసుకువస్తుందన్నారు. కాకినాడ, పోలవరం, వెలిగొండ ప్రాజెక్టులకు ప్రాధాన్యత కల్పిస్తూ రూ.3.22 లక్షల కోట్ల బడ్జెట్ ప్రవేశపెట్టడం మా ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనమన్నారు.

జర్నలిస్ట్ సంక్షేమం విస్మరించిన బడ్జెట్

ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షులు ఆకుల అవేదన

బుచ్చయ్యపేట, (విశాఖ సమాచారం):- రాష్ట్ర బడ్జెట్ లో కూటమి ప్రభుత్వం జర్నలిస్ట్ సంక్షేమం ను గాలికి వదిలేసినట్లు నంప్రదాయం కొనసాగించిందని మాడుగుల ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షులు ఆకుల నాగేశ్వరరావు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా స్వాతంత్రం వచ్చిన నాటినుండి కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వం ములు జర్నలిస్ట్ సంక్షేమం కోసం ఆలోచన రాకపోవడం చాలా బాధాకరం కొన్ని రాష్ట్రము లు సీనియర్ 55 సంవత్సరాలు దాటిన జర్నలిస్ట్ లకు నెల నెల పింఛన్ పథకం ఏర్పాటు చేశారని, మన ప్రభుత్వం కూడా ఎటువంటి రాయితీ కూడా ఏర్పాటు చేయలేదు సరికాదా గత వైసీపీ ప్రభుత్వం ఎన్నికలు దగ్గర లో తూతు మంత్రంగా మోసపూరిత జీవో లు ద్వారా సూటికి 20 శాతం అర్హత ఉండేటట్లు ఇచ్చారని అప్పట్లో జర్నలిస్ట్ సంఘాలు రాష్ట్రము లో ఆందోళన లు చేయగా నేటి సీఎం చంద్రబాబు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తెలుసునని ఆకుల గుర్తు చేశారు. ఇప్పటికైనా జర్నలిస్ట్ లకు అన్నిరకాలు రాయితీలు ఇచ్చి సొంత ఇంటి స్థలాలు మంజూరు కు కృషి చెయ్యాలని కోరారు.

ఉద్దండపురం పాఠశాలలో జాతీయ సైన్స్ డే

నక్కపల్లి, (విశాఖ సమాచారం):- జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉద్దండపురంలో శుక్రవారం జాతీయ విజ్ఞాన వైజ్ఞానిక దినోత్సవం (సైన్స్ డే) వివిధ రకములైన సైన్స్ కి సంబంధించిన మోడల్స్ వర్కింగ్ మోడల్స్ ప్రదర్శన నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు దంతశెట్టి సత్యారావు, సివి రామన్ రామన్ ఎఫెక్ట్ తన పరిశోధన ఫలితాన్ని ధ్రువీకరించిన రోజు ఫిబ్రవరి 28 నాడు నేషనల్ సైన్స్ డే గా జరుపుకోవాలని 1987న భారత ప్రభుత్వం ప్రకటించినదని తెలియజేశారు.

FORM IV

విశాఖ సమాచారం తెలుగు దినపత్రిక

యాజమాన్య వివరముల ప్రకటన

1. ముద్రణ ప్రదేశము	:	విశాఖపట్టణం
2. ముద్రణ కాలపరిమితి	:	ప్రతిరోజు
3. ముద్రుపకుని పేరు	:	సూరంపూడి వీరభద్రరావు
జాతీయత	:	భారతీయుడు
చిరునామా	:	9-3-19, పిఠాపురం కాలని, విశాఖపట్టణం- 530003
4. ప్రచురణ కర్త పేరు	:	సూరంపూడి వీరభద్రరావు
జాతీయత	:	భారతీయుడు
చిరునామా	:	9-3-19, పిఠాపురం కాలని, విశాఖపట్టణం- 530003
5. సంపాదకుని పేరు	:	సూరంపూడి వీరభద్రరావు
జాతీయత	:	భారతీయుడు
చిరునామా	:	9-3-19, పిఠాపురం కాలని, విశాఖపట్టణం- 530003
6. యాజమాన్య వివరములు	:	సూరంపూడి వీరభద్రరావు వ్యక్తిక యాజమాన్య

సూరంపూడి వీరభద్రరావు అను నేను పైన తెలిపిన వివరములన్నియు వాస్తవములను చందువుమానుమగా ధృవీకరించుచున్నాను.

తేదీ: 28-02-2025 సూరంపూడి వీరభద్రరావు

ప్రచురణ కర్త సంతకము

జర్నలిస్ట్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ (జాప్) రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబర్ గా సాగిన లక్ష్మణ్ ఏకగ్రీవం

చింతపల్లి జీకే వీధి, (విశాఖ సమాచారం):- జాబ్ జిల్లా కమిటీల నేతృత్వంలో ఏర్పాటు చేసి జూమ్ మీటింగ్ ద్వారా జరిగిన జర్నలిస్ట్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ జాబ్ యూనియన్ 2024 మరియు 2025 సంవత్సరానికి గాను నూతన కమిటీని ఎన్నుకున్నారు. జర్నలిస్ట్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ (జాప్) రాష్ట్ర అధ్యక్షునిగా రవింద్రబాబు (రవితేజ),అడ్వైజర్ కమిటీ చైర్మన్గా ఉప్పల లక్ష్మణ్ నియమితులయ్యారు.ఎగ్జిక్యూటివ్ మెంబర్ గా అల్లూరి జిల్లా గూడెం కొత్తవీధి మండల రిపోర్టర్ సాగిన లక్ష్మణ్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ గా ఏకగ్రీవంగా నియమితులయ్యారు.ఈ సందర్భంగా సాగిన లక్ష్మణ్ మాట్లాడుతూ జాబ్ వ్యవస్థాపకులు ఉప్పల లక్ష్మణ్,రాష్ట్ర అధ్యక్షులు రవీంద్ర బాబుకి కృతజ్ఞతలు తెలుపుతూ అల్లూరి సీతారామరాజు జిల్లా నుండి రాష్ట్ర జాబ్ యూనియన్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ గా అవకాశం కల్పించినాపై పెట్టిన నమ్మకాన్ని పూర్తిగా వమ్ము చేయకుండా అల్లూరి జిల్లా లోని జాబ్ యూనియన్ ని బలోపేతానికి కృషి చేస్తూ జిల్లా కమిటీ సమస్యలపై దృష్టి పెట్టి రాష్ట్ర కమిటీకి తీసుకు వెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానని లక్ష్మణ్ తెలిపారు.

ప్రభుత్వ పాఠశాలలకు గుడ్ న్యూస్ చెప్పిన ఏపీ ప్రభుత్వం

అమరావతి, (విశాఖ సమాచారం):- పాఠశాలలకు గుడ్ న్యూస్ ! ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్రంలోని విద్యా వ్యవస్థను మెరుగుపరిచే దిశగా కీలక నిర్ణయాలు తీసుకుంటోంది. 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో విద్యా రంగానికి భారీగా నిధులు కేటాయించడం విశేషం. ముఖ్యంగా, ప్రభుత్వ పాఠశాలకు ఉచితంగా విద్యుత్ అందించాలని నిర్ణయించడం విద్యార్థులకు, ఉపాధ్యాయులకు గుడ్ న్యూస్ అనే చెప్పాలి. ఏపీ ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ బడ్జెట్ ప్రసంగంలో ఈ విషయాన్ని వెల్లడించారు. విద్యుత్ ఛార్జీల భారం తగ్గించడంతోపాటు, మొత్తం పాఠశాలకు మెరుగుపరిచే దిశగా ఈ నిర్ణయం అమలులోకి రానుంది.

ఉచిత విద్యుత్ పథకంతోపాటు, తల్లికి వందనం పథకాన్ని 2025-26 నుంచి అమలు

ఏపీ విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ ఈ బడ్జెట్‌పై తన అభిప్రాయాన్ని ఎక్స్ వేదికగా పంచుకున్నారు. ప్రభుత్వ పాఠశాల విద్యను దేశంలోనే అగ్రస్థానంలో నిలిపే లక్ష్యంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని ప్రభుత్వం ముందుకు సాగుతోందని ఆయన పేర్కొన్నారు. ఉచిత విద్యుత్ పథకంతోపాటు, తల్లికి వందనం పథకాన్ని 2025-26 నుంచి అమలు చేయనున్నట్లు తెలిపారు. ఇది 1వ తరగతి నుంచి 12వ తరగతి వరకు చదువుతున్న ప్రతి విద్యార్థికి వర్తించనుంది. అదనంగా, రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ఏర్పాటు చేసి, రాష్ట్ర యువతకు అంతర్జాతీయ స్థాయిలో అవకాశాలను అందించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు.

రాష్ట్ర విద్యా వ్యవస్థను బలోపేతం

2025-26 బడ్జెట్‌లో పాఠశాల విద్యకు రూ.31,805 కోట్లు, ఉన్నత విద్యకు రూ.2,506 కోట్లు కేటాయించి, మొత్తం రూ.34,311 కోట్లు వెచ్చిస్తున్నట్లు నారా లోకేష్ తెలిపారు. గత ఏడాదితో పోల్చితే రూ.2076 కోట్లు ఎక్కువగా కేటాయించడం విశేషం. దీని ద్వారా రాష్ట్ర విద్యా వ్యవస్థను బలోపేతం చేయడంతోపాటు, ప్రభుత్వం సూపర్-6 హామీలను నెరవేర్చే దిశగా ముందుకు వెళ్లింది. విద్యారంగ అభివృద్ధికి తీసుకుంటున్న ఈ నిర్ణయాలు భవిష్యత్ తరాలకు మేలుకలిగించేలా ఉంటాయని విశ్లేషకులు అభిప్రాయ పడుతున్నారు.

ఈ బడ్జెట్ కేటాయింపుల ద్వారా మౌలిక వసతుల అభివృద్ధి, నూతన విద్యా విధానాల రూపకల్పన, ఉచిత విద్యుత్ వంటి ప్రయోజనాలు అందుబాటులోకి రానున్నాయి. రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ఏర్పాటు ద్వారా ఏపీ యువతకు అంతర్జాతీయ స్థాయి అవకాశాలు కల్పించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. విద్యా వ్యవస్థను సమగ్రంగా అభివృద్ధి చేసేందుకు చేపడుతున్న ఈ చర్యలు భవిష్యత్ తరాలకు మరింత మేలును కలిగిస్తాయని విశ్లేషకులు అభిప్రాయ పడుతున్నారు.

ఈస్ట్ కోస్ట్ రైల్వే,

చీందరు ప్రకటన నం. WAT-TRD-85-24-25 DT250225

వాల్టెర్ డివిజన్ వైజాగ్-II, KK లైన్ పుష్పులోని కొత్తవలస నుండి కిరండల్ వరకు ఉన్నట్లే, ఇంటర్‌లాకింగ్ మరియు ఇంటర్‌మీడియేట్ బ్లాక్ సెక్షన్ TRD పని

చీందరు విలువ (రూ): 1,24,21,138.00, బయానా (EMD): 2,12,100.00, పని పూర్తి చేయు కాలం : ఏడు నెలలు.

చీందరు ముగింపు తేదీ మరియు సమయం: 19.03.2025ని 1500 గం.లకు

ఈ చీందరుకు మానువల్ ఆధారు అనుమతించబడును, మరియు ఏదీ లేదా అన్ని అంశాలకు సవరించుకును. పై ఇ-చీందరు యొక్క ఇ-చీందరు డాక్యుమెంట్లు కలుపుకుని పూర్తి సమాచారం వెబ్‌సైట్ http://www.ireps.gov.in లో లభ్యమవుతుంది.

సీనియర్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజినీర్ (TRD)/ వాల్టెర్

PR-1612/P-24-25

శ్రీ విజేతలో ఘనంగా సైన్స్ దినోత్సవం

తాళ్లపూడి, (విశాఖ సమాచారం):- జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా శ్రీ విజేత హై స్కూల్ లో ప్రధానోపాధ్యాయులు డా ప్రమోద్ ఆధ్వర్యంలో విద్యార్థుల ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. సైన్స్ పై ఆసక్తిని పెంచేలా రంగవల్లులు తో పాఠశాల ఆవరణను అలంకరించారు. విద్యార్థులు సైన్స్ నమూనాలను ప్రదర్శించారు. అనంతరం విద్యార్థులకు సైన్స్ క్విజ్ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా డా ప్రమోద్ మాట్లాడుతూ విద్యార్థులు సైన్స్ పై ఆసక్తిని పెంచుకుని శాస్త్రవేత్తల జీవిత చరిత్రలను తెలుసుకోవాలని సూచించారు. సైన్స్ టీచర్ కరుణ విద్యార్థులకు సైన్స్ ల్యాబ్ పరికరాలను, విజ్ఞాన శాస్త్ర పుస్తకాలను, భారతీయ శాస్త్రవేత్తలను పరిచయం చేసారు. తెలుగు ఉపాధ్యాయులు రమణ సి వి రామన్ జీవిత విశేషాలను విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ కార్మికుల బకాయిలు తక్షణమే చెల్లించాలి.... సిఐటియు

పరవాడ, (విశాఖ సమాచారం):- పరవాడ. మండలంలో ఉపాధి హామీ కార్మికులు బకాయి పడ్డ ఆరు వారాల వేతనాలు తక్షణమే చెల్లించాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గన శెట్టి నత్యనారాయణ డిమాండ్ చేశారు. శుక్రవారం తానం గ్రామంలో ఉపాధి హామీ కార్మికులుతో పని ప్రాంతంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గని శెట్టి మాట్లాడుతూ ఆరువారాలగా పనిచేస్తున్న ఉపాధి హామీ కార్మికులకు వేతనాలు చెల్లించడానికి ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టాలని అన్నారు. ప్రతి వారం వేతనాలు చెల్లించాలని, పని ప్రదేశంలో సౌకర్యాలు కల్పించాలని, తట్టకి పారకి గునపాంకి డబ్బులు చెల్లించాలని, మంచినీరు, టెంటు, మెడికల్ కిట్లు ఉంచాలని, రోజుకి వేతనం 600 రూపాయలు చెల్లించాలని అన్నారు. ఉపాధి హామీ కార్మికుల సమస్యలు పరిష్కరించకపోతే పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని గని శెట్టి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ కార్మికులు అప్పారావు, నాయుడు, పార్వతి, లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

నటుడు పోసాని మురళికి మరో షాక్!

రైల్వే కోడూరు, (విశాఖ సమాచారం):- సినీ నటుడు పోసాని కృష్ణమురళికి మరో షాక్ తగిలింది. ఆయన తరపు న్యాయవాది రైల్వే కోడూరు కోర్టులో బెయిల్ పిటిషన్ దాఖలు చేయగా జడ్జి విచారణకు స్వీకరించలేదు. రేపటి నుంచి ట్రైనింగ్‌కు వెళ్తున్నందున ఆయన ఈ నిర్ణయం తీసుకున్నారు. ఈ క్రమంలో శని, ఆదివారం సెలవు కావడంతో సోమవారమే విచారణ జరిగే అవకాశం ఉంది. సినీ ఫ్యాన్స్, రాజకీయ పార్టీల మధ్య విద్వేషాలు, వైషమ్యాలు రెచ్చగొట్టేలా వ్యవహరించారని పోసాని పై కేసు నమోదైన సంగతి తెలిసిందే. ఈ కేసులో పోసాని కృష్ణ మురళిని అరెస్ట్ చేసి అన్నమయ్య జిల్లా కోమరు న్యాయమూర్తి ఎదుట హాజరుపరచగా.. ఇరువర్గాల వాదనలు విన్న ధర్మాసనం పోసానికి 14 రోజుల రిమాండ్ విధించిన విషయం తెలిసిందే. దీంతో పోలీసులు ఆయనను రాజంపేట సబ్‌జైలుకు తరలించారు.

వృద్ధులకు రగ్గులు పంపిణీ

ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వైస్ చైర్మన్ సోనాయి గంగరాజు

జి.మాడుగుల, (విశాఖ సమాచారం):- అల్లూరి జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ మరియు పాడేరు ప్రాజెక్టు ఆఫీసర్ గౌరవ అభిషేక్ గౌడ్ వారి ఆదేశాలతో ఇండియన్ రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో అల్లూరి జిల్లా పాడేరు మండలం కాడేలి పంచాయితీ మారుమూల ప్రాంతాలైన తోట గున్నలు సావిడి మావిడి కప్పలయ్య కాడేలి వర్షపల్లి గ్రామాలలో నిరుపేద వృద్ధులకు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ద్వారా 150 మంది పేద వృద్ధులకు వైస్ చైర్మన్ గంగరాజు చలి రగ్గులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా గంగరాజు మాట్లాడుతూ ఆదివాసి ప్రాంతంలో గర్భిణీ స్త్రీలు బాలింతలు బాలబాలికలు అధికంగా రక్తహీనతతో బాధపడుతూ ఉన్నారు మరియు వానన ప్రమాదాలతో ఎంతోమంది ప్రాణాలను కోల్పోతున్నారు ఇటువంటి సమయంలో కోల్పోకుండా ఉండడానికి ప్రతి ఏరియల్ హాస్పిటల్ లో రక్తపు నిలువలు పెంచాలని ఉద్దేశంతో గౌరవ జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ రంపచోడవరం చింతూరు మారేడుమిల్లి అల్లూరి జిల్లా వ్యాప్తంగా రక్తదాన శిబిరాలను ఏర్పాటు చేసి స్వయంగా రక్తదాన శిబిరాలను నందర్శించి రక్తదానం చేసే వారందరికీ కూడా అభినందిస్తూ ఉన్నారు రక్తదాన శిబిరాలు మండల హెడ్ క్వార్టర్స్ లో ఎమ్మార్వో లను ఎంపీడీవో లను మిగతా మండల స్థాయి అధికారులు అందరూ రక్తదాన శిబిరాల్లో అధిక మంది రక్తదాతలు పాల్గొనేటట్లు బాధ్యత తీసుకోమని వారికి మౌలిక ఆదేశాలు ఇస్తూ ఆదివాసి ప్రాంతంలో రక్తదాన శిబిరాలు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ద్వారా నడిపిస్తూ ఉన్నారు ఈ సందర్భంగా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వైస్ చైర్మన్ గంగరాజు గారు మాట్లాడుతూ మండల హెడ్ క్వార్టర్ లోనే కాకుండా గ్రామస్థాయి నుండి సచివాలయాలు మండల స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు ఎమ్మెల్యేలు ఎంపీలు సర్పంచులు జడ్పీటీసీలు ఎంపీటీసీలు బాధ్యత తీసుకుంటూ ఆదివాసి ప్రాంతంలో రక్తహీనతతో బాధపడు ఆదివాసి ప్రజానీకానికి ప్రజా ప్రతినిధులైన మీరందరూ కూడా రక్తదాన శిబిరాలను ఏర్పాటు చేసి ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో మీ సేవలను కూడా అందించాలని ఒక ఆదివాసి బిడ్డగా నేను మిమ్మల్ని విజ్ఞప్తి చేస్తున్నాను అని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సాగిన మచ్చ కొండమ్మ మాజీ ఉప సర్పంచ్ మజ్జి కొండమ్మ పంచాయితీ గ్రామ పెద్ద మజ్జకానుబాబు సాగిన బాలకృష్ణ జల్లా కోఆర్డినేటర్ వి లోహిత జిల్లా కార్యవర్గ సభ్యులు మరల మని రూడి రవణమ్మ పాల్గొన్నారు.

నేటి నుండి ఇంటర్ పరీక్షలు

910 మంది పరీక్షలు కు హాజరుకానున్న విద్యార్థులు

జి.మాడుగుల, (విశాఖ సమాచారం):- నేటి నుండి జరగనున్న ఇంటర్మీడియట్ పరీక్షలలో జి మాడుగుల ప్రభుత్వ జూనియర్ కళాశాల పరీక్ష కేంద్రంలో 910 మంది ఈ పరీక్షలకు హాజరు కాను నట్ట కళాశాల ప్రిన్సిపాల్ ఏ గౌరీ ప్రసాద్ తెలిపారు. మొదటి విద్యా సంవత్సరం పరీక్షలకు 436 మంది ద్వితీయ సంవత్సరం పరీక్షలకు 474 పరీక్షలకు విద్యార్థిని విద్యార్థులు పరీక్షలు రాయనున్నట్లు ఆయన తెలిపారు. అందుకు అవసరమైన 13 గదులతో పాటు ఎటువంటి మాస్ కాఫీ జరగకుండా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. డిస్ట్రిక్ట్ ఆఫీసర్గా కిరణ్ కుమార్ వ్యవహరిస్తారని విన్నెజ్ లెటర్లను నిన్ను నియమించడం జరిగిందని ఆయన తెలిపారు.

ఆరోగ్య కేంద్రాలను సందర్శించిన జిల్లా ఆరోగ్య వైద్యాధికారి రవి కుమార్



బుచ్చయ్యపేట, ఫిబ్రవరి 28 (విశాఖ సమాచారం):- మండల కేంద్రం బుచ్చయ్యపేట, తురకలపూడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను శుక్రవారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి ఏ. రవికుమార్ సందర్శించారు. బుచ్చయ్యపేట పి హెచ్ సీ లోని వైద్యులు హాజరును, ఏవిధంగా పని చేస్తున్నారు మందులు కొరత ఏమైనా ఉందా అని అడిగి తెలుసుకున్నారు. ఒపీ విధానాన్ని ల్యాబ్, ఫార్మసీ, ఆసుపత్రి వార్డు లను, ఆరేషన్ థియేటర్, వాక్సిన్ కోల్డ్ స్టోరేజ్ లో ఉన్నది లేనిది పరిశీలించారు. ఆరోగ్య కేంద్రాల్లో లక్ష్యాలు ఎంత వరకు పూర్తి చేశారో పరిశీలించారు. బుచ్చయ్యపేట పి హెచ్ సీ లో ఎమ్మెల్యే, వైల్డ్ లైఫ్ రిజిస్ట్రేషన్, అభయ్ ఐడి 80 శాతం, తురకలపూడి పి హెచ్ సీ 90 శాతం లక్ష్యాలు పూర్తి చేసినట్లు గుర్తించారు. పి హెచ్ సీ ల్లో వైద్య సిబ్బంది కి ఏమైనా సమస్యలు ఉంటే చెప్పమని అడిగారు. విధులు పట్ల అంకిత భావంతో పనిచేస్తూ ప్రజలు కు మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు. అనంతరం మండలంలోని ఐతంపూడి గ్రామంలో ఎన్సిడిపి సర్వే లో సిబ్బంది అన్ని వివరాలు సరిగా అడుగుతున్నారా లేదా, ఆన్లైన్ అడింగ్ సరిగా అవుతున్నది లేనిది గ్రామస్తులు లను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమం లో వైద్యులు కె. వెంకట కృష్ణ, సునీల్ మాధవ్, సూపర్ వైజర్లు, ఎంహెచ్ఈఓ రాజశేఖర్, ఫార్మసీ ఎస్. చంద్రమౌళి, ల్యాబ్ టెక్నీషియన్ రాజబాబు, ఎస్. లక్ష్మి, నారాయణ, యూడీసీ బాబూజీ, హెల్త్ విజిటర్, సిబ్బంది నరేష్ తదితరులు పాల్గొన్నారు.

ఏపీలో భిన్న వాతావరణం

రాష్ట్ర ప్రజలకు చల్లని కబురు.. వాతావరణంలో కీలక మార్పులు!

అమరావతి, (విశాఖ సమాచారం):- ప్రస్తుతం రెండు తెలుగు రాష్ట్రాల్లో ఎండలు దంచికొడుతున్నాయి. ఈ ఏడాది వేసవి కంటే ముందే భానుడు తన ప్రభావం చూపించడంతో ప్రజలు అల్లాడిపోతున్నారు. ఇప్పుడే ఎండల తీవ్రత ఇలా ఉంటే రాబోయే రోజుల్లో పరిస్థితులు ఎలా ఉంటాయో అని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ఇదిలా ఉండే.. ఆంధ్రప్రదేశ్‌లో భిన్న వాతావరణ పరిస్థితులు కనిపిస్తున్నాయని అమరావతి వాతావరణ కేంద్రం శుక్రవారం వెల్లడించింది. తమిళనాడు, దాని పరిసర ప్రాంతాల్లో ఎండల తీవ్రత వల్ల వాతావరణంలో మార్పులు సంభవించనున్నట్లు వాతావరణ శాఖ అంచనా

ఏఐటీయూసీ, సిఐటి సీనియర్ నేత అల్లు బాబురావు మృతి : కార్మిక వర్గానికితీరని లోటు

ఏఐటీయూసీ నేత కోన లక్ష్మణ సంతాపం

అనకాపల్లి, (విశాఖ సమాచారం):- సీపీఐ సీనియర్ నేత, ఏఐటీయూసీ ఉమ్మడి విశాఖ జిల్లా ఉపాధ్యక్షులు,బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శిగా అల్లు బాబురావు భౌతికంగా దూరం కావడం తీవ్ర విచారకరమని వారిమృతికి సంతాపం వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని ఏఐటీయూసీ అనకాపల్లి జిల్లా ఉపాధ్యక్షులు కోన లక్ష్మణ ఒక ప్రకటన లో తెలియజేశారు. బాబురావు జూట్ యాజమాన్యం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాల పైన అనేక దశాబ్దాల పాటు అలుపెరగని పోరాటాలు చేశారన్నారు , బాబురావుసీపీఐ గ్రేటర్ నగర కార్యవర్గ సభ్యులుగా, విశాఖ జిల్లా ఏఐటీయూసీ ఉపాధ్యక్షులుగా వృద్ధాప్యం అనారోగ్యం వెంటాడుతున్న నేటికి కూడా నిరంతరం సిపిఐ పార్టీ ఏఐటియుసి కార్యక్రమాల లో ఉత్సాహంగా తన వాగ్దాటితో ఉపన్యాసాలతో అనేకమందికి స్ఫూర్తిగా నిలిచారు చివరిగా గత వారం రోజులు క్రితం విశాఖపట్నంలోని జెసిఎల్ కార్యాలయంలో విట్నాల జ్యూట్ మిల్లు యాజమాన్యం ఇతర కార్మిక సంఘాల సమావేశంలో కార్మికులకు రావలసిన వేతన బకాయిలపై ఇతర సమస్యలు వెంటనే పరిష్కరించాలని కార్మిక పక్షాన నిలబడిన కార్మిక వర్గ పక్షపాతి కామ్రేడ్ బాబురావు అన్నారు ఈ మధ్యకాలంలో కొద్దిగా అనారోగ్యానికి గురి అవుతూ వస్తున్నారు ఈరోజు మధ్యాహ్నం బంటిగంటకు వారు చిట్టివలస ఎన్నారై హాస్పిటల్లో మరణించారు వారి మృతదేహం అంత్యక్రియలు రేపు ఉదయం ఎనిమిది గంటలకు తగరపువలస మిల్లు క్వార్టర్స్ వద్ద ఉన్న వారి నివాసం నుంచి ప్రారంభమవుతాయి ని పార్టీ, ఏఐటీయూసీ కార్యకర్తలు, నాయకులు హాజరు కావాలన్నారు.

ఘనంగా టైలర్స్ డే

దేవరపల్లి, (విశాఖ సమాచారం):- మండల కేంద్రంలో గల రాయపరెడ్డి వారి తోటలో శ్రీ మహేశ్వర టైలర్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జరిగిన సమావేశాలు పాల్గొన్న మాజీ ఎంపీపీ కిలపర్తి భాస్కర్ రావు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టైలర్స్ కు అండగా ఉంటామని అన్నారు. అనంతరం టైలర్ సంఘం ప్రెసిడెంట్ ఉప్పు శంకర్‌రావు ఆయనకి పుష్పగుచ్చి ఇచ్చి సాల్వతో సన్మానం చేశారు. అలాగే గ్రామంలో నిర్మాణం అవుతున్న శ్రీ శ్రీ శ్రీ అభయాంజనేయ స్వామి విగ్రహ అభివృద్ధికి 10,116/- శ్రీ మహేశ్వర టైలర్స్ యూనియన్ తరపున ఆలయ ధర్మకర్త అయినా కిలపర్తి భాస్కర్ రావుకు టైలర్స్ సంఘం ప్రెసిడెంట్ ఉప్పు శంకర్‌రావు అంద జేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ మొల్లి కృష్ణమూర్తి, ప్రెకటరీ ఇంజరుపు శ్రీనివాసు, వైస్ ప్రెసిడెంట్ వానపల్లి ప్రసాద్, జాయింట్ సెక్రెటరీ ప్రసాద్, క్యాసిరు టి. గణేష్, మదర్ శ్రీను, సాయి, నూకరాజు, తదితరులు పాల్గొన్నారు.

విశాఖ సమాచారమ్

శనివారం 1-3-2025

ఎగువసభ ఎందుకు?

దేశ రాజకీయ చరిత్రను పరిశీలిస్తే, వివిధ రాష్ట్రాల్లో కొనసాగిన ఎగువసభలు క్రమంగా ఏ విధంగా రాజకీయ పునరావాస కేంద్రాలుగా పరిణమించి చెందాయో అర్థం అవుతుంది. చట్టసభలు నిర్మాణ పరంగా సమాజంలోని అన్ని వర్గాల వారికి ముఖ్యంగా తరతరాలుగా అణచివేతకు, దోపిడీకి, వివక్షకు గురైన సామాజిక వర్గాల వారందరికీ వారి జనాభా ప్రాతిపదికన ప్రాతినిధ్యం కల్పించే విధంగా ఉండాలి. అప్పుడే అవి మెజార్టీ ప్రజల ఆశయాలకు ఆకాంక్షలకు అనుగుణంగా ఉండేది. దీనికి అవసరమైన రాజ్యాంగ సవరణలు చేపట్టినప్పుడే కౌన్సిల్ ప్రతిష్ట పెరిగేది. కాలమాన పరిస్థితులను బట్టి చాలా వరకు చిన్న దేశాలు ఏకసభా పద్ధతిని రూపొందించుకోగా.. పెద్ద దేశాలు ద్విసభా విధానాన్ని ఏర్పాటు చేసుకున్నాయి. ఏకసభా పద్ధతిలో కంటే ద్విసభా పద్ధతిలో ప్రజాభిప్రాయ వ్యక్తీకరణకు ఎక్కువ అవకాశముంటుందనేది విజ్ఞుల భావన. ఈ భావనే ద్విసభా విధానం ఆవిర్భావానికి మూలం. ఎగువసభ ప్రధానంగా సమాజంలోని వైవిధ్యతకు ప్రాతినిధ్యం కల్పించడానికి ఉద్దేశించింది. ప్రస్తుతమున్న కౌన్సిల్ ఉపాధ్యాయులకు, పట్టభద్రులకు, స్థానిక సంస్థలకు మాత్రమే ప్రాతినిధ్యం కల్పిస్తుంది. మానిన, పెద్దాళ్ళ కులాలు తెగలవారికి శాసనసభ, లోక్‌సభలో సముచిత ప్రాతినిధ్యం కల్పించే నిమిత్తం వారికి రాజ్యాంగపరంగా రిజర్వేషన్లు ఉన్నాయి. శాసనమండలి విషయంలో అలాంటి రిజర్వేషన్లు ఏవీ లేకపోవడంతో వారికి ఎగువసభలో సముచిత ప్రాతినిధ్యం లభించడం లేదు. మొదటి నుండి ఎగువసభ ఉన్నత వర్గాల వారికి మాత్రమే అందుబాటులో ఉంది తప్ప దళితులకు, బలహీన వర్గాల వారికి, మహిళలకు కాదన్నది సత్యం. రాజ్యాంగ ప్రకారం ఎగువసభ సమాజంలోని వైవిధ్యతకు ప్రాతినిధ్యం కల్పించడానికి ఉద్దేశించింది. మరి ఆ ఆశయం ఏ మేరకు నెరవేరుతున్నట్లు అన్నది ప్రశ్న. ఈ ఆశయం నెరవేరాలంటే చరిత్రలో సుదీర్ఘ కాలంపాటు అణచివేతకు, దోపిడీకి, వివక్షకు గురైన ఎస్సీ, ఎస్టీ, వెనుకబడిన కులాలు, మహిళలకు రాజ్యాంగపరంగా రిజర్వేషన్లు కల్పించి వారికి మండలిలో స్థానం కల్పించాలి.

సాహిత్యం, కళలు, కార్మిక సాంకేతిక రంగాలు, సాంఘిక సేవ మొదల్కొని రాజకీయేతర రంగాలలో నిష్ణాతులైన వారికి రాష్ట్ర గవర్నర్ ద్వారా ప్రాతినిధ్యం కల్పిస్తే వారి జాతికి ఆ సేవలు లభించే అవకాశముందనే రాజ్యాంగ ఆశయం ఏ మేరకు సాకారం అయిందన్న విషయం గత 75 సంవత్సరాల రాజకీయ చరిత్రను పరిశీలిస్తే అర్థమవుతుంది. ఉద్యోగాలలో ఉన్న పట్టభద్రులకు, ఉపాధ్యాయులకు వ్యవస్థీకృత ఉద్యోగ సంఘాలు ఉండగా వారికే అందులో ప్రాతినిధ్యం కల్పించి సమాజంలో అసంఖ్యాకంగా ఉన్న సామాజిక వర్గాల వారికి ప్రాతినిధ్యం కల్పించలేదందే అది ఎవరి ప్రయోజనాలకు అనుగుణంగా సృష్టించారో అర్థం చేసుకోవచ్చు. శాసనసభలో అధికారాలను పరిశీలిస్తే.. అసలు ఈ సభ అవసరమా? అన్న సందేహం ఎవరికైనా కలుగక మానదు. శాసనాల నిర్మాణంలో మండలి పాత్ర కేవలం నలభాలు ఇవ్వడానికే పరిమితం. ఆ నలభాలను శాసనసభ గౌరవించవచ్చు లేదా తిరస్కరించవచ్చు. శాసనసభ ఆమోదించిన బిల్లులను శాసనమండలి తాను ఆమోదించకుండా ఆ బిల్లులు చట్టం కాకుండా కేవలం నాలుగు నెలలపాటు మాత్రమే అది జాప్యం చేయగలదు. ఏ బిల్లుకైనా శాసనమండలి ప్రతిపాదించే సవరణలకు సభాపూర్వకమైన విలువ మాత్రమే ఉంటుంది. ఆర్థిక బిల్లుల విషయంలో ఆ మాత్రం స్వేచ్ఛ, అధికారం కూడా శాసనమండలికి లేదు. ఈ బిల్లుల విషయంలో అవి చట్టం కాకుండా కేవలం 14 రోజులు మాత్రమే ఎగువసభ జాప్యం చేయగలదు. శాసనసభ ఆమోదించిన బిల్లులను అవి చట్టం కాకుండా జాప్యం చేయడానికి ఎగువ సభ అవసరమా అన్నది ప్రశ్న. ప్రభుత్వానికి ప్రతికేరంగా అవిశ్వాస తీర్మానాన్ని శాసనమండలి ఏకగ్రీవంగా ఆమోదించినప్పటికీ నదరు ప్రభుత్వ మనుగడకు ఎటువంటి విఘాతం కలుగదు. అంతేగాక రాష్ట్రపతి ఎన్నికల్లో పాల్గొనేందుకు గానీ రాజ్యసభ సభ్యులను ఎన్నుకునేందుకు గానీ కౌన్సిల్ సభ్యులకు కనీసం ఓటుహక్కు కూడా ఉండదు. ఏ అధికారాలూ లేని ఈ ఎగువసభల నిర్వహణకు ప్రజాధనం పెద్ద మొత్తంలో దుర్వినియోగం అవుతుంది. అలాంటప్పుడు ఎగువసభల కొనసాగింపు అవసరమా?

శనివారం 1-3-2025
క్రోధి నామ సంవత్సరము
ఉత్తరాయణం, శిశిరఋతువు
ఫాల్గుణ మాసం

పంచాంగం

తిథి : శు. విదియ రా. 12.10
నక్షత్రం : పూర్వాభాద్ర ప. 11.23
వర్జ్యం : రా. 8.01 ల 9.27

మీ కలాన్ని సంధించండి

కథలు, కవితలు, సాహిత్య, రాజకీయ విశ్లేషణలు, వ్యాసాలు, ప్రత్యేక కథనాలు, సందర్భోచిత కథనాలు... ఇలా ఏదైనా సరే.. రాసే ఆసక్తి ఉన్నవారు పంపవచ్చు. మీకు 'విశాఖ సమాచారమ్' దినపత్రిక చక్కటి వేదికగా నిలుస్తుంది. బాగున్న రచనలను మీ పేరు , ఫోటోతో సహా ప్రచురిస్తాము.

మీ రచనలు పంపించవలసిన ఈమెయిల్ అడ్రస్

vspnews4@gmail.com

వాట్సప్ నంబర్ : 9100986585.

బ్రాహ్మణ బాలికలకు హాస్టల్ సౌకర్యంతో

ఉచిత కార్పొరేట్ విద్య



విజయవాడ, (విశాఖ సమాచారమ్):- బ్రాహ్మణ బాలికలు ఉచితంగా కార్పొరేట్ విద్య చదివే అవకాశం కల్పిస్తోంది విజయవాడలోని సాంప్రదాయ జూనియర్ కాలేజీ . శ్రీ కంచి కామకోటి పీఠాధిపతులు, జగద్గురువులు శ్రీశ్రీశ్రీ శంకర విజయేంద్ర సరస్వతి మహాస్వామీజి నిర్వాహణలో నడుస్తున్న ఈ సాంప్రదాయ జూనియర్ కాలేజ్ లో బ్రాహ్మణ విద్యార్థులకు ఉచిత విద్యతో పాటు పూర్తి ఉచిత హాస్టల్ సౌకర్యంతో అత్యంత నాణ్యమైన విద్యను అందిస్తున్నారు.

విజయవాడ గాంధీ నగర్ (శారదా కాలేజ ప్రక్కన)లో ఉన్న ఈ కాలేజ్ లో ఎంపీసీ, సీజేఏ (కంప్యూటర్, గ్రాఫిక్స్, యానిమేషన్) గ్రూపులకు అడ్మిషన్లు ఇస్తారు.

10వ తరగతి పరీక్షలు రాస్తున్న లేదా పాసైన బ్రాహ్మణ విద్యార్థులకు మాత్రమే అడ్మిషన్లు ఇస్తారు.

డే స్కాలర్ కి అవకాశం లేదు, బాలికలు కచ్చితంగా హాస్టల్లో ఉండాలి. ఇది సాంప్రదాయ కాలేజ్ కావున కట్టు, బొట్టు వ్యవహార శైలి అంతా కాలేజ్ రూల్స్ ప్రకారం పాటించాల్సి ఉంటుంది. కేవలం 60 సీట్లు మాత్రమే ఉన్నాయి. కావున ఆసక్తి ఉన్న పేద బ్రాహ్మణులు 9441887045 లేదా 8330906669 నెంబర్లకు ఫోన్ చేసి పేరు నమోదు చేసుకోవచ్చు.

ఇద్దరు రాష్ట్ర వైద్యులకు కేంద్రం సత్కారం

అమరావతి, (విశాఖ సమాచారమ్):- కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఆయుష్మాన్ భారత్ డిజిటల్ మిషన్ (ఎబిడిఎం) కార్యక్రమం అమలులో అత్యుత్తమ పనితీరు కనబర్చినందుకు గాను రాష్ట్రానికి చెందిన ఇద్దరు ప్రైవేట్ వైద్యులని జాతీయ ఆరోగ్య అథారిటీ(ఎన్ హెచ్ ఏ), న్యూఢిల్లీ జూమ్ కాన్ఫరెన్స్ లో సత్కరించిందని ఎబిడిఎం రాష్ట్ర నోడల్ ఆఫీసర్ బివి రావు ఒక ప్రకటనలో తెలిపారు.

ఎబిడిఎం అమలులో అత్యుత్తమ పనితీరు కనబర్చిన దేశంలోని 50 మంది ఆరోగ్య సంరక్షణ నిపుణులలో గుంటూరులోని శ్రీ కృష్ణ మల్టిస్పెషాలిటీ హాస్పిటల్‌కు చెందిన డాక్టర్ శ్రీనివాస్ మరియు గుంతకల్‌లోని సుమంత్ ఆర్థోపెడిక్ సెంటర్‌కు చెందిన డాక్టర్ శ్రీకాంత్ వున్నారని ఆయన తెలిపారు. వారు ఎబిడిఎంను ముందుగా స్వీకరించి అమలు చేయడంతో పాటు అభా (ఆయుష్మాన్ భారత్ హెల్త్ అకౌంట్) లింక్ హెల్త్ రికార్డులను రూపొందించడంలో వారి గణనీయమైన కృషికి ఈ సత్కారం లభించిందని ఆయన వివరించారు.

భారతదేశం యొక్క ఇంటిగ్రేటెడ్ డిజిటల్ హెల్త్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌కు అవసరమైన సహకారాన్ని అందించడం ఎబిడిఎం లక్ష్యం. అభా- లింక్డ్ హెల్త్ రికార్డ్‌లను రూపొందించడం ద్వారా, ఈ వైద్యులు రోగులకు వారి ఆరోగ్య సమాచారంపై నియంత్రణను ఇచ్చే డిజిటల్ పర్యావరణ వ్యవస్థను ఏర్పాటు చేయడంలో సహాయపడుతున్నారని ఆయన పేర్కొన్నారు. అదే సమయంలో వైద్య నిపుణులు రోగి సమ్మతితో కచ్చితమైన వైద్య చరిత్రలను యాక్సెస్ చేయడానికి వీరు వీలు కల్పిస్తున్నారన్నారు.

అభాలను రూపొందించినందుకు ప్రభుత్వ మరియు ప్రైవేట్ హెల్త్ కేర్ సౌకర్యాలకు కేంద్ర ప్రభుత్వం ప్రోత్సాహకాలను అందిస్తున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో రాష్ట్రంలోని రెండు ప్రైవేట్ హెల్త్ ఫెసిలిటీలకు కేంద్ర ప్రభుత్వ సత్కారం లభించడం విశేషం. నేషనల్ హెల్త్ అథారిటీ ఎండి, అదనపు సిఇఓ వాస్కా కిరణ్ గోపాల్ రెండు ఆసుపత్రుల వైద్య నిపుణులను జూమ్ కాన్ఫరెన్స్ లో సత్కరించారని బివిరావ్ పేర్కొన్నారు.

కూటమి ఆశావహుల్లో ఊపందుకున్న జోరు

ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికల్లో అదృష్టం దక్కేదెవరికో?
ఏపీలో 5 ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ లు ఖాళీ



అమరావతి, (విశాఖ సమాచారమ్):- ఆంధ్రప్రదేశ్ లో పట్టభద్రులు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల వేడి ముగియక ముందే 5 ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికలకు షెడ్యూల్ విడుదల కావటం ఆశావహుల జోరు ఊపందుకుంది. ఈ ఖాళీలకు అదనంగా వైఎస్సార్సీపీలో ఇమడలేం అంటూ ఇప్పటికే మరో నలుగురు ఎమ్మెల్సీలు రాజినామా చేయటంతో తెలుగుదేశం పార్టీ నుంచి ఎమ్మెల్సీ పదవి దక్కించుకునేందుకు ఎక్కువ మంది పోటీ పడుతున్నారు. జనసేన నుంచి పవన్ కల్యాణ్ సోదరుడు నాగబాబును మంత్రివర్గంలోకి తీసుకోవాలని నిర్ణయించినందున ఆ పార్టీ నుంచి నాగబాబు ఎమ్మెల్సీ బెర్తు ఖరారైపోయింది. మిగిలిన నాలుగింటిలో తెలుగుదేశం నుంచి తమ అధ్యక్షుని పరీక్షించుకునేందుకు ఆశావహులు ప్రయత్నాలు ముమ్మరం చేశారు. ప్రస్తుత ఎమ్మెల్యే కోటా ఖాళీల్లో అవకాశం దక్కకపోయినా రాజినామాలు ఆమోదం పొందాక వచ్చే అవకాశాల్లోనే లేక తదుపరి అవకాశాల్లోనైనా రేసులో నిలిచేందుకు ఇప్పటి నుంచే పోటీలో నిలిచేందుకు యత్నిస్తున్నారు. అధినేత చంద్రబాబు, జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్‌తను ఆసెంబ్లీ సమావేశాల సమయంలో కొందరు ఒక్కొక్కరుగా వెళ్లి ప్రసన్నం చేసుకునే యత్నాలు చేస్తున్నారు.

కూటమికే ఏకగ్రీవం

తెలుగుదేశం ఎమ్మెల్సీలుగా కొనసాగుతున్న జంగా కృష్ణమూర్తి, దువ్వారపు రామారావు, పరుచూరి అశోక్ బాబు, బీటీ నాయుడు, యనమల రామకృష్ణుడుల పదవీ కాలం మార్చి 29తో ముగియనుంది. ఈ లోగా కొత్త నియామకాల ప్రక్రియ చేపట్టేందుకు ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదల చేసింది. మార్చి 20వ తేదీన పోలింగ్ జరగాల్సి ఉన్నా ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికలు కాబట్టి సభలో సభ్యుల సంఖ్యాబలం ఆధారంగా పీటి భర్తీ జరగనున్నందున 5 ఖాళీలూ కూటమి ఖాతాలోనే ఏకగ్రీవం కానున్నాయి. ఖాళీ అవుతున్న 5 స్థానాల్లో ఎవరికైనా తిరిగి కొనసాగింపు ఇస్తారా లేదా ఆనే స్పష్టత లేకపోవటంతో ఎక్కువ మంది కొత్త ఆశావహులు చోటు కోసం ముమ్మర ప్రయత్నాలు చేస్తున్నారు.

ఆశావహులు వీరే..

2024 ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థిగా అర్హత ఉన్నప్పటికీ పొత్తు నర్దుబాటు, వివిధ కారణాల వల్ల సీటు దక్కించుకోలేకపోయిన వారికి ఎమ్మెల్సీలుగా ప్రాధాన్యం ఇచ్చే అవకాశం ఉందనే చర్చ నడుస్తోంది. ఇప్పటి వరకూ ఇచ్చిన నామినేటెడ్ పదవులు, టీటీడీ పాలక మండలిలో చోటు దక్కని వారి జాబితాను పరిశీలిస్తే పీతాపురం టీడీపీ నేత పర్వ మాజీమంత్రులు జవహర్, దేవినేని ఉమా, వంగవీటి రాధ, రెడ్డి సుబ్రహ్మణ్యం, గన్ని వీరాంజనేయులు, తిప్పేస్వామి, నల్లపాటి రాము, ప్రభాకర్ చౌదరి, కొమ్మాలపాటి శ్రీధర్ తదితరులు ఉన్నారు. గత 5 ఏళ్ల ప్రతిపక్షంలో ఎమ్మెల్సీలు నారా లోకేశ్ ఆధ్వర్యంలో ప్రభుత్వంపై శాసనమండలిలో గట్టి పోరాటం చేసిన వారిని పరిగణనలోకి తీసుకునే అవకాశం ఉంది. ఈ జాబితాలో మంతెన సత్యనారాయణ రాజు, బీదా రవిచంద్ర యాదవ్, టీడీ జనార్ధన్, బుద్ధా వెంకన్న, అంగర రామ్మోహన్ తదితరులు ఉన్నారు.

రాజధాని అమరావతిని విచ్ఛిన్నం చేస్తూ ప్రభుత్వం తీసుకొచ్చిన 3 రాజధానుల బిల్లు శాసన మండలిలో ఆమోదం పొందకుండా క్లిష్ట సమయంలో పీరు గట్టిగా నిలబడ్డారు. డొక్కా మాణిక్య వరప్రసాద్, పోతుల సునీత లాంటి వారు క్లిష్టసమయంలో పార్టీని వదిలినా ఎలాంటి ఒత్తిళ్లకూ లొంగకుండా పార్టీ కోసం ఆ సమయంలో పీరు గట్టిగా నిలబడ్డారు. బోగి రమేష్ చంద్రబాబు ఇంటిపై దాడికి యత్నించినప్పుడు బుద్ధా వెంకన్న గేటు వద్ద నిలువరించి ప్రయత్నం చేశారు. మండలిలో ఒకానొక దశలో నాటి మంత్రి వెలంపల్లి శ్రీనివాస్ సభలో ఎమ్మెల్సీగా ఉన్న నారా లోకేష్‌పై దాడికి యత్నిస్తే అతన్ని మంతెన సత్యనారాయణ రాజు, బీదా రవిచంద్ర యాదవ్ల ప్రతిఘటించి ఎదురు దాడికి పైతం తెగించారు.

ఎమ్మెల్సీలుగా తమకు ఛాన్స్ ఇవ్వాలంటూ మరికొంతమంది ఆశావహులూ గట్టి ప్రయత్నాలు చేస్తున్నారు. మంగళగిరి నియోజకవర్గంలో కీలకంగా ఉన్న సీనియర్ నేత పోతినేని శ్రీనివాసరావు, ముస్లింకు చట్టసభలో ప్రాతినిధ్యం లేనందున తనకు అవకాశం కల్పించాలని నాగుల్ మీరా, న్యాయవాది గొట్టిపాటి రామకృష్ణ ప్రసాద్, వైఎస్సార్సీపీ రాజ్యసభ సభ్యత్వానికి రాజినామా చేసి తెలుగుదేశంలోకి వచ్చిన మోపిదేవి వెంకటరమణరావు, మద్దిపట్ల సూర్యప్రకాష్ తమకు అవకాశం దక్కుతుందనే ఆశతో ఉన్నారు. నామినేటెడ్ పదవిలో చోటు దక్కినప్పటికీ సాంకేతిక కారణాల వల్ల జీవో ఆగిన పీతల సుజాత పేరును ఎమ్మెల్సీ జాబితాలో పరిగణనలోకి తీసుకుంటారేమో వేచి చూడాలి. వైఎస్సార్సీపీలో ఉండలేమంటూ పార్టీకి, ఎమ్మెల్సీ పదవులకు కళి పద్మశ్రీ, పోతుల సునీత, బల్లి కల్యాణ చక్రవర్తి, జయమంగళ వెంకటరమణలు రాజినామాలు చేశారు. వీరు రాజినామాలు చేసి నెలలు దాటుతున్నా మండలి ఛైర్మన్ ఇంతవరకూ ఆమోదించకపోవటం వివాదాస్పదమవుతోంది. రాజినామాల ఆమోదంపై ఇదే ధోరణి కొనసాగితే ఇప్పటికే రాజినామాలు చేసిన ఎమ్మెల్సీలలో పాటు వైఎస్సార్సీపీలో ఉన్న మరికొందరు అసంతృప్త ఎమ్మెల్సీలు మండలి ఛైర్మన్ పై అవిశ్వాసం పెట్టే ఆలోచనా చేస్తున్నట్లు సమాచారం. పొత్తులో భాగంగా తమకు ఒక ఎమ్మెల్సీ స్థానం అయినా కేటాయించాలని బీజేపీ నేతలు కోరుతున్నారు.

మాండొలిన్ వాయిద్యమే ఇంటిపేరుగా..

ఉప్పలపు శ్రీనివాస్ జయంతి సందర్భంగా..

మాండొలిన్ ఇటాలియన్ వాయిద్యం ఉప్పలపు శ్రీనివాస్‌కు ఆ వాయిద్యమే ఇంటి పేరైంది. మాండొలిన్ పై కర్ణాటక సంగీతాన్ని శ్రీనివాస్ పలికించాడు. జాకీర్ హుస్సేన్ ఖాన్, హరిప్రసాద్ చౌరాసియా, శివమణి, విక్కు వినాయక్ రాం లాంటి ప్రపంచ ప్రఖ్యాతి పొందిన భారతీయ కళాకారులతో పాటు జాన్సన్, మైకేల్ నేమన్, మైకేల్ బ్రూక్ వంటి అంతర్జాతీయ కళాకారులతో కలిసి ఒకే వేదికపై మండొలిన్ పై మధుర రాగాలు శ్రీనివాస్ పలికించాడు. ఉప్పలపు శ్రీనివాస్ 1969 ఫిబ్రవరి 28 పశ్చిమ గోదావరి జిల్లాలోని పాలకొల్లులో ఒక సామాన్య మధ్యతరగతి కుటుంబంలో జన్మించాడు. పీరి తండ్రి ఉప్పలపు సత్యనారాయణ, తల్లి కాంతమ్మ తండ్రి సత్యనారాయణ మాండలిన్‌పై రాగాలు పలికించడం గమనించిన తండ్రి, నాటి స్థానిక సంగీత కళాకారుడైన రుద్రరాజు సుబ్బరాజు దగ్గర క్లారినెట్ వాయిద్యకారుడు. శ్రీనివాస్‌కు 6 సంవత్సరాల వయస్సులోనే సంగీత శిక్షణ ఇప్పించారు. అప్పటికి మాండలిన్ను తగిన ప్రాచుర్యం లేదు. అప్పట్లో ఒకసారి పాలకొల్లులో ఏర్పాటు చేసిన ఒక సంగీత కచేరీలో పాల్గొనడానికై వచ్చిన మంగళంపల్లి బాలమురళికృష్ణ శ్రీనివాస్ స్వర ప్రయోగం, ప్రతిభ చూసి అబ్బురపడి ఆ సభలో

ముందుగా శ్రీనివాస్ను నత్యరించి సన్మానించారు. అప్పటికి శ్రీనివాస్ వయస్సు తొమ్మిదేళ్ళు. ఆ తర్వాత సంగీత ప్రపంచంలో మరిన్ని మెళకువలు నేర్చుకోవడానికి గురువుగారితో కలిసి చెన్నై వేరుకున్నాడు. చెన్నైలో తన సంగీత ప్రతిభకు మెరుగులు దిద్దుకుంటూ అక్కడే స్థిరపడ్డాడు. జుగల్బంది, ఫ్యూజన్ వంటి నూతన సంగీత కళా ప్రక్రియలలో పేరెన్నికగన్న పలువురు సంగీత కళాకారులతో కలిసి అనేక కచేరీలు చేశాడు. కర్ణాటక, పాశ్చాత్య సంగీతాలను మిళితం చేసి తనదైన శైలిలో అనేక ప్రయోగాలు చేసి సంగీత అభిమానులను పరవశింపజేశాడు. శ్రీనివాస్ ఇనిస్ట్యిట్యూట్ ఆఫ్ మ్యూజిక్ పేరుతో చెన్నైలో సంగీత పాఠశాలను ఏర్పాటుచేసి ఎందరో యువ కళాకారులకు ఉచితంగా పాఠాలు చెప్పాడు. 1984లో పదిహేనేళ్ళ వయస్సులోవున్న మాండలిన్ శ్రీనివాస్ను ఆనాటి తమిళనాడు ముఖ్యమంత్రి యం.జి.రామచంద్రన్ రాష్ట్ర ప్రభుత్వ ఆస్థాన విద్వాంసుడిగా నియమించారు. అతి పిన్న వయస్సులో అపూర్వమైన, అరుదైన గౌరవం పొందిన యువ కళాకారునిగా శ్రీనివాస్ కీర్తి గడిరచాడు. అనంతరం, మైసూరు, కంచి కామకోటి పీఠాలకు ఆస్థాన విద్వాంసుడిగా నియమితుడయ్యాడు శ్రీనివాస్.

1998లో కేంద్ర ప్రభుత్వం పద్మశ్రీ పురస్కారంతో సత్కరించి గౌరవించింది. అప్పటికి శ్రీనివాస్ వయస్సు కేవలం 29 సంవత్సరాలు. 1994లో ప్రముఖ వీణా కళాకారిణి యువశ్రీతో వివాహం అయింది. కేంద్ర సంగీత నాటక అకాడమీ పురస్కారాన్ని, రాజాలక్ష్మి అవార్డు, కల్కెమామణి, సంగీత బాల భాస్కర రాజ్ గాంధీ సమగ్రత అవార్డు, ఇలా ఎన్నో శ్రీనివాస్ అందుకున్నాడు. మాండొలిన్ తీగలపై మంత్రజాలం చేసిన శ్రీనివాస్ అసలు శాస్త్రీయ సంగీత కళాకారుడు కాదు అన్నవారూ వున్నారు. మాండొలిన్ను కర్ణాటక సంగీతంతో సంబంధం లేదని వాదించినవారు, వారించిన పెద్దలతో తన కళా కౌశలంతోనే తగిన జవాబిచ్చాడు శ్రీనివాస్. ఆ దరిమిలా వారందరి ప్రశంసలు, అభినందనలు అందుకున్నాడు. కెనడా నుంచి ఆస్ట్రేలియా వరకు అన్నట్లు ప్రపంచం నాలుగు చెరుగులా పర్యటించి అనేక సంగీత కచేరీలలో మాండొలిన్ శాస్త్రీయ సంగీత స్వరాలను అపురూపంగా పలికించి ప్రపంచ వ్యాప్తంగా ఎందరో అభిమానుల్ని తన సొంతం చేసుకున్నాడు. శ్రీనివాస్. అయితే విధి బలీయమైంది. కాలేయ సమస్య కారణంగా అతి పిన్న వయస్సులో 45 సంవత్సరాలకే వైద్య చికిత్స పొందుతూ 2014 సెప్టెంబరు 19న తుదిశ్వాస విడిచారు. భారత దేశం గర్వించదగ్గ సంగీత విద్వాంసులలో మాండొలిన్ శ్రీనివాస్ ఒకరంటూ పలువురు సంగీత ప్రముఖులు ఘనంగా నివాళులు అర్పించారు. అతి చిన్న వయస్సులోనే అంతర్జాతీయ కీర్తి గడిరచిన శ్రీనివాస్ మాండలిస్ వాయిద్యానికే ఎనలేని ఖ్యాతి తెచ్చిపెట్టారని కీర్తించారు

సుగుణ శేఖర్ రెడ్డి గుమ్మక్ష.
ఫ్రీ లాన్స్ జర్నలిస్ట్

భక్తులను ఆకట్టుకుంటున్న నాగలోకంలో నూకాంబిక అమ్మవారి సెట్టింగ్

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):- కొత్తమావాస్య జాతర మహోత్సవాలు పురస్కరించుకొని ప్రత్యేక అనకాపల్లి శ్రీ నూకంబిక అమ్మవారి ఆలయంలో పొలిమేర శ్రీను గురు స్వామి ఆధ్వర్యంలో నూకాంబిక మాలధారణ వందనాలు భక్తులు చేస్తుంటారు. అదే ప్రాతిపదికన ఈ ఏడాది కూడా నూకంబిక అమ్మవారి మాల దారుల సంఘం వ్యవస్థాపకులు పొలిమేర శ్రీను ఆధ్వర్యంలో శ్రీ నూకాంబిక అమ్మవారి మాల ధారణ మహోత్సవంలో భాగంగా శుక్రవారం ఆలయ ప్రాంగణంలో దుర్గమ్మ సేవకుడు, ఎస్డి గ్రూప్ అధినేత కాండ్రేగుల శ్రీరామ్ సంతోష్ కుమారి దంపతుల ఆర్థిక సహకారంతో నాగలోక%శీ%లో ఆరుగురు అక్కచెల్లెళ్ళు తో శ్రీ నూకంబిక అమ్మవారు సెట్టింగు రూపొందించారు. సుమారు రెండు లక్షల 50 వేల రూపాయలతో ఈ సెట్టింగ్ రూపొందించినట్టు శ్రీను తెలిపారు. ఈ సెట్టింగ్ ఆలయానికి వచ్చే భక్తులను విశేషంగా ఆకట్టుకుంటుంది. మండల దీక్షలలో భాగంగా వచ్చేనెల 25వ తారీఖున మంగళవారం ఆలయం వద్ద భారీ అన్న సమారాధన, అంగరంగ వైభవంగా అమ్మవారి ఊరేగింపు పలు సంస్కృతి కార్యక్రమాలతో భారీ ఎత్తున నిర్వహిస్తామని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సూరిశెట్టి శ్రీను,బుద్ధరాజు, మల్లగణేష్, కొలపర్తిశ్రీను, బుద్ధచిన్ని, సూరిశెట్టిహృదయ్, అక్షయ్ పవన్ రాజు, తదితరులు పాల్గొన్నారు.

జూనియర్ కాలేజ్ కి బెంచీలు అందజేసిన రోటరీ క్లబ్

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):- రోటరీ క్లబ్ అనకాపల్లి వారు శుక్రవారం రోటరీ గవర్నర్ డాక్టర్ వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో స్థానిక జీవీఎంసీ హైస్కూల్లో గల జూనియర్ కాలేజీ కి క్లబ్ అనకాపల్లి సభ్యుల సహకారంతో పిల్లలకు కూర్చోవడానికి 20 బెంచీలను అందజేశారు. అదేవిధంగా టౌన్ గర్ల్స్ హైస్కూల్లో ఇంట్రాక్ట్ సభ్యులతో గవర్నర్ వారు చేసే సేవ కార్యక్రమాల గురించి అడిగి తెలుసుకుని ఏ విధంగా సేవా కార్యక్రమం చేపట్టాలనే విషయం వారికి వివరించడం జరిగింది . కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుల సరిపల్లి రాజేష్ సెక్రటరీ అనిల్ రఘురాం జోహార్, రాజేశ్వర ప్రసాద్ రోటరీ పబ్లిక్ ఇమేజ్ చైర్ బుద్ధ రమణా జి ..సర్వారం ..శేషగిరి బుద్ధ శ్రీనివాసరావు , కోలపర్తి కన్నబాబు, బుద్ధ సత్యనారాయణ అధిక సంఖ్యలో సభ్యులు స్కూల్ విద్యార్థులు పాల్గొన్నారు.

'సెయింట్ జోసెఫ్' ఎన్ సి సి కాడేట్ అల్లు ప్రణతి విజయ కేతనం

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):- విశాఖపట్నం సెయింట్ జోసెఫ్ మహిళా కళాశాలలో బీఎ ద్వితీయ సంవత్సరం విద్యార్థిని, %చీజజ% కాడేట్ అల్లు ప్రణతి ను జాతీయ గణతంత్ర పరేడ్, 2025 క్యాంపులో విజయ వంతంగా పాల్గొన్నందుకు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సిస్టర్ పైజీ సత్కరించి అభినందించారు. ప్రణతి ఇటీవల న్యూఢిల్లీలో జరిగిన రిపబ్లిక్ డే పరేడ్ సందర్భంగా ఆంధ్ర తెలంగాణ ఎన్ సి సి కాంటింజెంట్కు ప్రాతినిధ్యం వహించారు. విశాఖ గ్రూప్ లో నుండి ఎంపికైన ఎన్ సి సి ఆరుగురు విద్యార్థులలో ఆమె ఒకరని ప్రిన్సిపాల్ పైజి అన్నారు. గతంలోనూ సికిందరాబాద్ లో జరిగిన ప్రీ-రిపబ్లిక్ డే క్యాంపు లో పాల్గొంది అని ఆమె కళాశాల ఎన్ సి సి ఆఫీసర్, గణిత శాస్త్ర విభాగాదిపతి డాక్టర్. కెప్టెన్. కె. సుజాత, ఎన్ సి సి ఇన్ చార్జ్ పృద్విలా తెలిపారు . వారి నేతృత్వంలో ప్రణతి అనేక సమాజ సేవా కార్యక్రమాలలో పాల్గొన్నారు. 2025లో జరిగిన అఖిల భారత గణతంత్ర దినోత్సవ శిబిరంలో ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ డైరెక్టరేట్కు ప్రాతినిధ్యం వహించడానికి ఇది ఒక గొప్ప అవకాశం మరియు మొత్తం సాంస్కృతిక పోటీలో 1వ స్థానాన్ని పొందింది మరియు భారతదేశం అంతటా ఉన్న 17 డైరెక్టరేట్లలో 3వ స్థానాన్ని పొందింది..వైస్ ప్రిన్సిపాల్ సిస్టర్ హేమ, ఆఫీస్ సూపరింటెండెంట్ సిస్టర్ మేరీ, హిందీ డిపార్ట్మెంట్ హెచ్ఓడి డాక్టర్ పి.కె. జయలక్ష్మి, ఐక్యూఎసి కోఆర్డినేటర్ డాక్టర్ భాస్కర సుధ, ఫ్యాకల్టీ, బోధనేతర సిబ్బంది మరియు విద్యార్థులు జాతీయ స్థాయిలో అమె సాధించిన విజయాలకు ప్రశంసించారు.

రోటరీ సేవలు విస్తృతం చేస్తున్నాం

రోటరీ గవర్నర్ డాక్టర్ ఎం వెంకటేశ్వరరావు

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):- రోటరీ సేవలను విస్తృత చేస్తున్నట్టు రోటరీ గవర్నర్ డాక్టర్ ఎం. వెంకటేశ్వరరావు తెలిపారు. స్థానిక న్యూ కాలనీలో ఉన్న పాలూరు చిదంబరం రోటరీ కళ్యాణ మండపంలో ఏర్పాటు అయిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇప్పటికే పోలియో రహిత ప్రపంచం కోసం రోటరీ విశేషంగా కృషి చేస్తుందన్నారు. 220 దేశాల్లో కేవలం రెండు దేశాలలో మాత్రమే పోలియో కేసులు నమోదు అవుతున్నాయని ఆయన తెలిపారు, 110 కేసులు ఆఫ్గనిస్తాన్ , పాకిస్థాన్లో ఈ కేసులో నమోదు అయినట్టు తమ దృష్టికి వచ్చిందన్నారు. దేశంలో కూడా ప్రతికూల పరిస్థితులు నెలకొంటున్నాయని ముఖ్యంగా పారిశుధ్య లోపం, తాగునీరు వలన పోలియో వ్యాధి సోకుతుందన్నారు. ఏజెన్సీ ప్రాంతాల్లో మురికివాడలలో వీటిని మెరుగుపరచాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. రోటరీ ఏడు ప్రిన్సిపల్స్ తో పనిచేస్తుందన్నారు. పుట్టిన పిల్లలకు పాలు లేక శిశు మరణాలు సంభవిస్తున్నాయని వాటిని తగ్గించేందుకు హ్యూమన్ మిల్క్ బ్యాంకులు ఏర్పాటు చేసేందుకు సన్నాహాలు చేస్తున్నామని ఇప్పటికే విజయవాడ కాకినాడలో మిల్క్ బ్యాంకులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. విశాఖపట్నం కేజీహెచ్ లో కూడా ఏర్పాటు చేసేందుకు ప్రయత్నం జరుగుతున్నాయని స్థల సమస్య కారణంగా ఆలస్యం అవుతుందన్నారు. సుమారు కోటిపాతిక లక్షల రూపాయల వ్యయంతో మిల్క్ బ్యాంకు ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు. ప్రపంచ శాంతి కోసం 150 మంది శాంతి దూతలను యూనివర్సిటీల ద్వారా తయారుచేసి శాంతి నెలకొల్పేందుకు రోటరీ కృషి చేస్తుందన్నారు. అలాగే గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ రాకుండా ముందస్తుగా ఎమ్మార్ వ్యాక్సినేషన్ చేస్తున్నామని బాలికలకు ఈ వ్యాక్సిన్ రోటరీ అందిస్తుంది అన్నారు. మహిళా సాధికారత 800 కుట్టుమిషన్లు అందజేశామని, అలాగే విద్యాసంస్థలకు జాతర కోసం బల్లలు పంపిణీ చేస్తున్నామని అన్నారు. ఇప్పటికే అనేక ప్రాంతాల్లో రోటరీ మంచినీటి సౌకర్యం కల్పించిందన్నారు. అలాగే హాస్టల్లో ఉంటున్న ఎస్సీ ఎస్టీ బాలికలకు 50 లక్షల రూపాయలతో పరుపులు అందజేయమన్నామని ప్రకటించారు. అలాగే శాంతి స్థూపాలు ఏర్పాటు చేయనున్నట్టు వెంకటేశ్వరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో రోటరీ అధ్యక్ష కార్యదర్శులు సరిపల్లి రాజేష్, కార్యదర్శి అనిల్, అసిస్టెంట్ గవర్నర్ కె మురళీకృష్ణ ,డిఆర్ఎఫ్సి రాజేశ్వర ప్రసాద్, పబ్లిక్ ఇమేజ్ చైర్ బుద్ధ రమణా జి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

సూపర్ సిక్స్ పథకాలకు నీరాజనం

కొణతాల వెంకటరావు

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):- కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలు ప్రకారం 2025- 26 బడ్జెట్ ఈరోజు శాసనసభ సమావేశాల్లో ప్రవేశ పెట్టి ప్రతిపక్ష వైసిపి దుష్ప్రచారానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పుల్ స్టాప్ పెట్టారని తెలుగుదేశం పార్టీ అనకాపల్లి పార్ల మెంట్ మీడియా కోఆర్డినేటర్ కొణతాల వెంకటరావు పేదల సంక్షేమానికి అభివృద్ధికి కట్టుబడి ఉందని బడ్జెట్ స్పష్టం చేస్తుందని అన్నారు. మొత్తం బడ్జెట్ 3,22,359 కోట్లు, రెవెన్యూ వ్యయం అంచనా 2,51,162 కోట్లు ఉండగా , రెవెన్యూ లోటు 33,185 కోట్లు, ద్రవ్యలోటు 79,926 కోట్లుగా ప్రభుత్వం నిర్ణయించిందని, దీని మూలంగా ఎన్నికల్లో బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ వర్గాలకు భారీగా కేటాయింపులు చేశారని, బీసీ సంక్షేమానికి 47,456 కోట్లు, ఎస్సీ సంక్షేమానికి 20,281 కోట్లు ఎస్టీ సంక్షేమానికి 8,159 కోట్లు, మైనార్టీ సంక్షేమానికి 5,434 కోట్లు కేటాయించడం చూస్తే వైసిపి పాలనలో ఏనాడూ కూడా ఇంత మొత్తంలో కేటాయించలేదని, ఒకవేళ కేటాయించిన నిధులు మళ్లించి ఆయా వర్గాలకు అన్యాయం చేస్తూ వంచనకు గురి చేసే వారిని జగన్ పై మండి పడ్డారు. సూపర్ సిక్స్ పథకాలపై జగన్ కాకి గోలకు బుద్ధి చెప్పే విధంగా బడ్జెట్లో తల్లికి వందనం 9,407 కోట్లు, ఎన్టీఆర్ భరోసా పెన్షన్లకు 27,518 కోట్లు దీపం పథకం ఉచిత సిలిండర్లకు 2,601 కోట్లు, అన్నదాత సుఖీభవ పథకం కోసం 6,300 కోట్లు, మత్స్యకార భరోసా పథకానికి 450 కోట్లు, విద్య వైద్య ఈరోజు ప్రతి ఒక్కరికి అందే విధంగా పాఠశాల విద్యకు 31,805 కోట్లు, వైద్య, ఆరోగ్య,కుటుంబ సంక్షేమానికి 19,264 కోట్లు కేటాయించి ప్రజలందరికీ ఉపయోగపడే విధంగా ప్రత్యేక శ్రద్ధ తీసుకొని నిధులు కేటాయించడం మంచి ప్రభుత్వంగా ప్రజలకు మంచి పాలన అందించాలనే ధ్యేయం కూటమి ప్రభుత్వం ముందుకు వెళుతుందని దానికి అనుగుణంగానే బడ్జెట్లో కేటాయింపులు చేశారని, ఇక విద్యార్థులకు డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకానికి 3,486 కోట్లు కేటాయించి వారికి ఇచ్చిన హామీ ప్రకారం బడ్జెట్లో నిధులు కేటాయించారని, అలాగే మహిళా శిశు సంక్షేమం, దివ్యాంగులు, వృద్ధుల సంక్షేమానికి 4,332 కోట్లు ఖర్చు చేయడానికి నిధులు కేటాయించడం చూస్తుంటే ఇది ప్రజా సంక్షేమ ప్రభుత్వం బడుగు బలహీన,హరిజన, గిరిజన, వర్గాలు అభ్యున్నతి కోసం పనిచేస్తున్న ప్రభుత్వంగా తేట తెల్లమవుతుందని ఇది మంచి ప్రభుత్వంగా ప్రజల మన్నలను పొందుతుందని వెంకటరావు ఆశాభావం వ్యక్తపరిచారు.

స్వంచ్ఛంద సంస్థల సేవలు అభినంద నీయం : నగర. మేయర్

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):- ప్రపంచ స్వచ్ఛంద సంస్థల దినోత్సవ వేడుకలు ఘనంగా గురువారము ఉదయం విశాఖ పౌర గ్రంధాలయము హాలు లో వైజాగ్ ఎన్ జి.ఓ.ఫోరమ్ ఆధ్వర్యం లో నిర్వహించ్చారు .సీనియర్ ఎన్ జి.ఓ.నరవ ప్రకాశ రావు అధ్యక్షత వహించ్చారు నగర మేయర్ ముఖ్య అతిది గా.పాల్గొన గా గౌరవ అతి ది గా ఆచార్య వి.బలమోహన దాస్ పాల్గొన్నారు తొలుత మేయర్ జ్యోతి వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభం చేశారు ఆమె మాటలాడుతూ విశాఖ లో గల స్వంచ్ఛంద సంస్థలు కోవిడ్ కాలం లోను తరువాత అందించిన సేవలు మరువ లేని వని .ప్లాస్టిక్ వాడకం నిర్ములన లో.ను మొక్కలు నాటడం లోను పేదరిక నిర్ములన కార్యక్రమం లోను స్వచ్ఛంద సంస్థలు జి.విఎం.సి.తో కలసి పని చేయడం అభినంద నీయమని అన్నారు త్వర లో వారి తో సమావేశంఏర్పాటు చేసి ప్రణాళికలు రూపకల్పన చేస్తామని నగర అభివృద్ధి కార్యక్రమమల లో వారి ని భాగస్వాములను చేస్తామని అన్నారు ఈ సందర్భంగా స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులను సత్కరించ్చారు.

విశాలాక్షి..ప్రగ్నాన్ కుమార్. డేవిడ్ రాజు నరవ ప్రకాశ రావు తదితరులు ఉన్నారు ఆచార్య వి.బాల మోహన్ దాస్ అభినందనలు తెలుపుతూ ఇష్టపడి చేసే సేవ నిజమైనదని వారిని గుర్తించి సత్కరించ వలసిన బాధ్యత ప్రభుత్వమ్ పై ఉన్నదని అన్నారు తరువాత నగర మేయర్ ను సత్కరించారు ఈ.కార్యక్రమం లో సుమారు 75.మంది పాల్గొని వారి వారి అనుభవాలు తెలిపారు.ఈ కార్యక్రమం లో దాత్రి సంస్థ అధినేత విశాలాక్షి.. డేవిడ్ రాజు... ప్రజ్ఞాన కుమార్ ..వాసు...దిలీప్ ..తదితరులు పాల్గొన్నారు.

సనాతన ధర్మాన్ని పాటించాల్సిన బాధ్యత అందరిదీ

- మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు

గాజువాక, (విశాఖ సమాచారమ్):- సనాతన ధర్మాన్ని పాటించాల్సిన బాధ్యత అందరిపై ఉందని మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు అన్నారు. విశాఖ గాజువాక శ్రీనగర్లో గాయత్రి పరివార్ ఆధ్వర్యంలో దివ్య ప్రాణ%ఉ% ప్రతిష్ఠ, 108 కుండీల గాయత్రి మహాయజ్ఞం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆయన హాజరయ్యారు. భూమినే స్వర్గంగా భావించే గాయత్రీ పరివార్ సేవలు చాలా గొప్పవని కొనియాడారు. చేసిన సేవలోనే ఆత్మ సంతృప్తి ఉంటుందని వెంకయ్య నాయుడు అన్నారు. జీవితంలో కొంత సమయాన్ని దీనికి కేటాయించాలని సూచించారు. ప్రతి ఒక్కరిలో ఒక కళ దాగి ఉంటుందని వివరించారు. వివేకానంద ఆలోచనా విధానాలు నేటి యువతకు స్ఫూర్తి దాయకమన్నారు. మనకున్న దానిని నలుగురితో పంచుకోవడం సంతృప్తిని ఇస్తుందని చెప్పారు. నవ భారత నిర్మాణంలో యువత ప్రధాన భూమిక పోషించాలని తెలిపారు. గాయత్రీ మంత్రం, భగవద్గీతకు మనిషిని మార్చే శక్తి ఉందని వెంకయ్య నాయుడు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు, నిర్వాహకులు పాల్గొన్నారు.

విష రసాయనాల వాహనాలను రోడ్లపై ఇష్టారాజ్యంగా నిలిపివేత

పరవాడ, (విశాఖ సమాచారమ్):- విష రసాయనాలు రవాణా చేస్తున్న వాహనాలను నడిరోడ్డుపై నిలిపి ఇష్టారాజ్యంగా కాలుష్యాన్ని వెదజల్లుతున్నారు. అచ్యుతాపురం ఫార్మా సెజ్ నుంచి పరవాడ ట్రీట్మెంట్ ప్లాంట్ కు ఘన వ్యర్థాలను లారీలపై తరలిస్తున్నారు. కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి నియమాలు ప్రకారం ఘన వ్యర్థాలకు లేబ్లింగ్ చేసి పూర్తిస్థాయిలో కవర్ చేసి మేనిఫెస్టో (ట్రాన్స్పోర్ట్ పర్మిట్)తో రవాణా చేయాల్సి ఉంది. అయితే విష రసాయనాల రవాణా వాహనాలను ఇష్టారాజ్యంగా హోటల్స్, పెట్రోల్ బంకులు, జంక్షన్ లో గంటలు తరబడి నిలిపివేసి హానికర విషకారకాలను వాతావరణంలోకి విడుదల చేస్తున్నారు. ఇది ఎన్విరాన్మెంటల్ ప్రొటెక్షన్ యాక్ట్ ప్రకారం నేరమని తెలిసిన విశాఖ కాలుష్య నియంత్రణ మండలి అధికారులు పట్టించుకోకపోవడంతో రవాణా దారులు చెలరేగిపోతున్నారు. తక్షణమే. విష రసాయనాల రవాణా వాహనాలపై చర్యలు తీసుకోవాలని ప్రజా సంఘాలు కాలుష్య నియంత్రణ మండలికి విజ్ఞప్తి చేస్తున్నాయి.

హర హర మహాదేవునికి నీరాజనం

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):- కైలాసనాధుడైన భోళాశంకరుని నామస్మరణతో పురుషోత్తపురంలోని శ్రీ విజయ గణపతి వేదిక మార్మోగింది. మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని కంఫర్ట్ హోమ్స్ ప్రాంగణంలోని ఆధ్యాత్మిక వేదిక వద్ద వేకువ జాము నుంచి పంచామృతాభిషేకాలు, విశేష పూజలు, అర్చనలు వైదిక స్వాములు నిర్వహించారు. ఆలయ పూజా కమిటీ నేతృత్వంలో కార్యక్రమం సజావుగా సాగేలా ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా విశేష ద్రవ్యములతో మహాన్యాస పూర్వక రుద్రాభిషేకాన్ని నివాసిత భక్తులు అత్యంత భక్తిశ్రద్ధలతో, శాస్త్రోక్తంగా నిర్వహించారు. పరమ శివునికి తమ స్వహస్తాలతో అభిషేకం చేసే అరుదైన అవకాశాన్ని పొందడం తమ అదృష్టంగా భావించారు.

గౌరీ విశ్వేశ్వర ఆలయంలో

ఏపీ హౌసింగ్ బోర్డ్ కాలనీలోని గౌరీ విశ్వేశ్వర ఆలయంలో నీలకంఠుని దర్శనం కోసం చుట్టుపక్కల ప్రాంతాల నుండి అసంఖ్యాకంగా భక్తులు వేకువ జాము నుండే తరలివచ్చారు. ధ్వజస్తంభం వద్ద మహిళలు పెద్ద ఎత్తున దీపారాధన చేసి భక్తి ప్రపత్తులు చాటుకున్నారు. చంద్రమౌళీశ్వరునికి అమృతాభిషేకాలు, అష్టోత్తరం, పూజలు, అర్చనలు ఆలయ అర్చకులు గావించారు. లింగోద్భవ వేళ, మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం ఆహుతులైన భక్తులకు పరమ పావన దృశ్యంగా గోచరించింది. భక్తుల సౌకర్యార్థమై ఆలయ వర్గాలు స్వహస్తాలతో శివ లింగానికి జలాభిషేకం గావించే ఏర్పాట్లు చేయడంతో భక్తులు పోటెత్తారు. ఉదయం నిర్వహించిన హోమం ద్వారా విశ్వశాంతి నెలకొనేందుకు మార్గం సుగమం అయ్యిందని ఆలయ కమిటీ పెద్దలు పేర్కొన్నారు.

1న ఏయూ వీసీగా రాజశేఖర్ బాధ్యతల స్వీకరణ

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):- 27 పిబ్రవరి, విశాఖ ఆంధ్ర విశ్వవిద్యాలయం వీసీగా నియమితులైన ప్రొఫెసర్ జీపీ రాజశేఖర్ వచ్చే నెల ఒకటో తేదీన బాధ్యతలు స్వీకరించనున్నారు. ఖరగ్పూర్ ఐఐటీలో సీనియర్ ప్రొఫెసర్గా ఉన్న జీపీ రాజశేఖర్ను వీసీగా నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం కొద్దిరోజుల కిందట ఉత్తర్వులు విడుదల చేసిన విషయం తెలిసిందే. అధికారికంగా మాత్రం శనివారం మధ్యాహ్నం బాధ్యతలు చేపట్టనున్నారు. వర్సిటీ వర్గాలు అందుకు తగిన ఏర్పాట్లు చేస్తున్నాయి.

87 కేంద్రాల్లో ఇంటర్ పరీక్షలు నిర్వహణ

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):- 87 కేంద్రాల్లో ఇంటర్ పరీక్షలకు ఇంటర్ పరీక్షల నిర్వహణకు బోర్డు అధికారులు సర్వం సిద్ధం చేశారు. మార్చి ఒకటి నుంచి 15వ తేదీ వరకూ పరీక్షలు జరగనున్నాయి. ఇందుకోసం విశాఖ జిల్లాలో 87 కేంద్రాలను ఏర్పాటుచేశారు. మొత్తం 83, 001 మంది పరీక్షలకు హాజరుకానున్నారు. ఇందులో ప్రథమ సంవత్సరం 42, 257 (22, 464 5, 19, 793 ?), ద్వితీయ సంవత్సరం 40, 744 (21, 464 బాలురు, 19, 280 బాలికలు) మంది ఉన్నారు.

విశాఖలో పోలీసుల కీలక ఆంక్షలు

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):- విశాఖలో పోలీసులు కీలక ఆంక్షలు ప్రవేశపెట్టారు. ఇక నుంచి బైక్ పై ఇద్దరు ప్రయాణించినట్లయితే వారు తప్పనిసరి అని విశాఖ ఉప రవాణా కమీషనర్ ఆర్సిహెచ్ శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ బైక్ నడిపే వ్యక్తి, వెనుక కూర్చున్న వ్యక్తి ఇద్దరూ హెల్మెట్ ధరించాలన్నారు. ఏ ఒక్కరు హెల్మెట్ ధరించకపోయినా జరిమానా విధిస్తామన్నారు. హెల్మెట్ లేకుండా వాహనం నడుపితే డ్రైవింగ్ లైసెన్సు 3 నెలలు సస్పెండ్ చేసి, జరిమాన వేస్తామన్నారు.

1 నుంచి చిన్న జీయర్ స్వామి ఉత్తరాంధ్ర జిల్లాల పర్యటన

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):- పరమహంస పరివ్రాజకాచార్య, అపర రామానుజులు, శ్రీ శ్రీమద్ది చిన్న జీయర్ స్వామి ఉత్తరాంధ్ర జిల్లాల్లో మార్చి 1 నుంచి 6 వరకు పర్యటించనున్నారు.

మార్చి మార్చి ఒకటిన సాయంత్రం 4 గంటలకు విశాఖపట్టణం విమానాశ్రయం రానున్నారు. నేరుగా విజయనగరం, చీపురుపల్లికి వెళతారు.

2 న ఉదయం చీపురుపల్లిలో తీర్థ గోష్టి ఉపనయనం, సమశ్రయాణం, అనుగ్రహ భాషణం ఉంటాయి. సాయంత్రం రాజాం మీదుగా శ్రీకాకుళం ప్రయాణం, రాత్రికి బెక్కలిలో బస.

మార్చి 3 ఉదయం బెక్కలిలో తీర్థ గోష్టి అనంతరం తర్లి పేట బయలుదేరి వెళతారు. అక్కడ శ్రీమతి ఆయుర్వేద కేంద్రం వద్ద పూర్ణాహతి కార్యక్రమం ఉంటుంది. సాయంత్రం శ్రీ రామ పదుక పట్టాభిషేకం జరుగుతుంది.

4 న సాయంత్రం పార్వతీపురం ప్రయాణం.

5వ తేదీ ఉదయం తీర్థ గోష్టి, సాయంత్రం కృష్ణ మందిర్ లో శ్రీ రామపదుకా పట్టాభిషేకం. రాత్రికి విశాఖపట్నం ప్రయాణం.

6 న విశాఖ లోని వారిజ ఆశ్రమం లో బస చేస్తారు.

అంగరంగ వైభవంగా శ్రీశ్రీశ్రీ గౌరీ పరమేశ్వర 9వ వార్షికోత్సవం

కే కోటపాడు, (విశాఖ సమాచారమ్):- శ్రీశ్రీశ్రీ గౌరీ పరమేశ్వర 9వ వార్షికోత్సవం సందర్భంగా కే కోటపాడు గవర వీధి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన శ్రీ గౌరీ పరమేశ్వర కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు. అదే విధంగా మధ్యాహ్నం అన్న సంతర్పణ కార్యక్రమం సాయంత్రం బ్యాండ్ మేళాలతో సారి ఊరేగింపు కార్యక్రమం అమ్మవారికి సారి ఊరేగింపు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నూరెట్ల రామకృష్ణ, సరగడం సన్యాసినాయుడు, నూరెట్ల ఎరుకు నాయుడు, వేగి రామారావు, ఆడారి భీమ నాయుడు, రాజగిరి రామకృష్ణ, పెంటకోట సీతారాం, వేగి ప్రకాష్, గిరి, నూరెట్ల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. శ్రీ గౌరీ పరమేశ్వరుల సేవా సంఘం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలు నిర్వహించి భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

పరీక్ష కాలం లో మైక్స్ సౌండ్ బంద్ చేయాలి పెసే చట్టం ఉపాధ్యక్షులు సల్ల రామకృష్ణ

జి.మాడుగుల, (విశాఖ సమాచారమ్):- మరి కొద్ది రోజుల్లో 10 వ తరగతి ఇంటర్మీడియట్, డిగ్రీ పరీక్షలు ఉనందున చదువుకొనే విద్యార్థులు కు ఎటువంటి ఆటంకం ఉండకుండా ఉండాలంటే దేవాలయ లు,చర్చిలు, మసీదిలు, లో పెళ్లిలో మరియు పండగలో మైక్ సౌండ్ ఎక్కువుగా ఉండకుండా చూడాలని, వివిధ మత పెద్దలకు, పెళ్లి నిర్వహిస్తున్న కుటుంబం లకు వివిధ పండగ కమిటీ సభ్యులు కు తెలియజేస్తూ, పై సమస్య గిరిజన ప్రాంతం లో మండల హెడ్ క్వార్టర్ లో ఉంటుంది , మైక్ సౌండ్ రోజు లో ఒక సమయం పెట్టుకోవాలి,,ఎక్కువగా సౌండ్ ఉండడం వలన విద్యర్థులకు(మైండ్,) ఏకగ్రత్త తప్పే అవకాశం ఉంటుంది దీని వలన సంత్సరం కాలం చదివిన చదువులు స్పెయిల్ అవే అవకాశం ఉంటుంది ఈ హంసం పై నిర్వాహకులు ప్రత్యేక దృష్టి పెట్టి విద్యర్థులకు సహకరించి భావితరాలకు ముందుకు వెళ్తున్న విద్యార్థులు కు సంఘ పేద్దలందరు సహకరించాలని పెస చట్టం ఉపాధ్యక్షులు సల్ల రామకృష్ణ కోరారు.

గోదావరిలో గల్లంతైన యువకుల మృతిదేహాలు లభ్యం

తాళ్లపూడి, (విశాఖ సమాచారమ్):- తాళ్లపూడి మండలం తాడిపూడి ఇసుక ర్యాంపు సమీపంలో గోదావరి స్నానాలు చేయడానికి 11 మంది తాడిపూడి యువకులు వెళ్లగా ఐదుగురు యువకులు గల్లంతైన విషయం తెలిసిందే. అయితే వారిలో పడాల దుర్గాప్రసాద్ మృతదేహాన్ని బయటకు తీయగా మరో నలుగురి మృతదేహాలు లభ్యమయ్యాయి. వారిలో గన్ని ఆకాష్, తిరుమలశెట్టి సాయి పవన్, ప్రకాశ్, సాయి మృతదేహాలు వెలికితీశారు. ఘటనా స్థలం వద్ద కుటుంబీకుల రోదనలు మిన్నంటాయి.

రెండు నెలల్లో క్రూయిజ్ టూరిజం సిద్ధం

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):- స్థానికంగా క్రూయిజ్ టూరిజం ప్రారంభానికి సన్నాహాలు జరుగుతున్నాయి. పార్క్ ఆనుమతులు ఇస్తే రెండు నెలల్లోనే ఫిషింగ్ హార్బర్ నుంచి రోజూ లోకల్ క్రూయిజర్ అందుబాటులో ఉంటుంది. నాలుగేళ్ల క్రితం తుఫాన్ గాలులకు తెన్నేటి పార్కు సమీపానికి కొట్టుకు వచ్చిన బంగ్లాదేశ్ నౌక ఎంవీ మాను ఫ్లోటింగ్ రెస్టారెంట్ మార్చేందుకు ఆ రంగంలో అనుభవం ఉన్న 'గిల్ మెరైన్స్' సంస్థ ముందుకువచ్చింది.

ఆర్టీసీ బస్ స్టేషన్లో కనీసం సౌకర్యాలు లేక ప్రయాణికులు ఇక్కట్లు

జి.మాడుగుల, (విశాఖ సమాచారమ్):- అల్లూరి సీతారామరాజు జిల్లా మండల కేంద్రమైన జి మాడుగుల లో ఉన్న ఆర్టీసీ బస్ స్టేషన్లో కనిన సౌకర్యాలు లేక ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారు. ఈ ఆర్ టి సి బస్ స్టేషన్లో బస్సులు ఎక్కడానికి ప్రతిరోజు సుమారు 500 మంది వరకు ప్రయాణికులు బస్సుల కోసం నిరీక్షణ చేస్తుంటారు. వీరికి కూర్చోడానికి కనీసం ఎటువంటి బల్లలు లేవు దీంతో నిల్చొనే నేలపైనే కూర్చవలసిన పరిస్థితి. కాంప్లెక్స్ లీజుకు తీసుకున్న లీజు దారుడు కట్టిన చిన్న గోడలే దిక్కు. మరి పై నీడ కూడా రిలీజ్ కి తీసుకున్న లీజు దారుడే వేసిన రేకులు షెడ్ దగ్గరే ఎండకు వానకు తలడా చుకోవలసిన పరిస్థితి. ఇంకా మంచినీటి. మరుగుదొడ్డు సౌకర్యం చెప్పుకోవలసిన పరిస్థితి లేదు.అది మరింత దారుణమని ప్రయాణికులు ఎన్ని ఇబ్బందులు పడుతున్న ఆర్టీసీ అధికారుల నుంచి ఎటువంటి స్పందన లేదని ప్రయాణికులు వాపోతున్నారు. ఇప్పటికైనా ఆర్టీసీ అధికారులు స్పందించి జి మాడుగుల బస్ స్టేషన్ లో మరుగుదొడ్డు నిర్మించి మంచి నీటి సౌకర్యం కల్పించి కూర్చోడానికి బల్లలను ఏర్పాటు చేసి పైన పూర్తిస్థాయిలో రేకుల షెడ్డు ఏర్పాటు చేసి తమకు సౌకర్యం కల్పించి ఇబ్బందులను తొలగించాలని ప్రయాణికులు కోరుచున్నారు.

రైతులు జాతీయ పీశు వ్యాధి నియంత్రణ పథకమును సద్వినియోగం చేసుకోవాలి

జాయింట్ కలెక్టర్ అభిషేక్ గౌడ్

పాడేరు, (విశాఖ సమాచారమ్):- శుక్రవారం జిల్లా కలెక్టరేట్ ఛాంబర్ నందు జాయింట్ కలెక్టర్ అభిషేక్ గౌడ్ జాతీయ పశువ్యాధి నియంత్రణ పథకం గోదవత్రికను సంబంధిత అధికారులతో కలిసి ఆవిష్కరించారు. మార్చి ఒకటి నుండి మార్చి 30 వరకు జాతీయ పశు వ్యాధి నియంత్రణ పథకలో భాగంగా పశువులకు గాలికుంటు వ్యాధి నిరోధక టీకాలు, బ్రూసెల్లోసిస్ వ్యాధి నిరోధక టీకాలను ఉచితంగా వేయడం జరుగుతుందని తెలిపారు.గాలికుంటు వ్యాధి వలన పశువులకు తీవ్రమైన జ్వరం మరియు నీరసం, నోటి నుండి తీగల మాదిరి చొంగ, నోరు మరియు కాలి గిట్టల మధ్య పుండ్లు, కొద్దిపాటి ఎండకు కూడా రొప్పడం, చూడి పశువులు ఈనుకుపోవడం వంటి లక్షణాలు ఉంటాయన్నారు. దీని కారణంగా పాల ఉత్పత్తి మరియు పని సామర్థ్యం ఘనంగా తగ్గిపోవడం - రైతుకు ఆర్థిక నష్టం, పాలు త్రాగే దూడలలో మరణాలు, వైద్యం నిర్లక్ష్యం చేస్తే పశువులు చనిపోవడం జరుగుతుందన్నారు. గాలికుంటు వ్యాధి నిరోధక టీకా వేయించడం వలనలి పశువుల్లో తగ్గే పాల ఉత్పత్తిని శాశ్వత నివారణ, మగ పశువుల్లో తగ్గే పని సామర్థ్యాన్ని పూర్తిగా అరికట్టడం, దూడల్లో మరణాలు తగ్గించి, ఆరోగ్యంగా ఎదగడానికి ప్రయోజనాలు కలుగుతాయన్నారు. నాలుగు నెలలు దాటిన ప్రతి పసువుకు తప్పనిసరిగా నాలుకంటూ వ్యాధి నివారణ టీకాను ఇప్పించాలన్నారు.బ్రూసెల్లోసిస్ వ్యాధి వలనలి పశువులకు జ్వరం, బలహీనత, చూడి ఆఖరి దశలో గర్భస్రావం, గర్భస్రావ మట్టు, మాయ వేయకపోవడం, చూడి నిలవకపోవడం, మగ పశువులలో వృషణాల వాపులు, కీళ్ళవాపు, వంధత్వం వంటి లక్షణాలు ఉంటాయన్నారు. దీని కారణంగా పశువుల గర్భస్రావాలు, మాయ మరియు పాల ద్వారా ఇతర జంతువులకు వ్యాపిస్తుందని, వ్యాధి సోకిన పశువుల నుండి మనుషులకు సోకుతుందన్నారు. లిబ్రూసెల్లోసిస్ వ్యాధి నివారణ మరియు నియంత్రణకులి పశునంవర్ధక శాఖ అన్ని పశువైద్యశాలలో లేదా పశు పోషకుని ఇంటి వద్దనే సంవత్సరానికి మూడు విడతలుగా ఉచితంగా బ్రూసెల్లోసిస్ వ్యాధి నిరోధక టీకాలు వేయించి జరుగుతుందన్నారు. 4 - 8 నెలల వయస్సు గల పెయ్య దూడలకు తప్పనిసరిగా టీకా వేయించాలన్నారు. పాలను ఎల్లవుడూ బాగా మరిగించి వినియోగించు కోవాలన్నారు. వ్యాధిగ్రస్త పశువు మిగిల్చిన మేత, గర్భస్రావ మట్టు, మాయ, పిండాలను గొయ్యి తీసి పూడ్చిపెట్టాలని తెలిపారు.గోద ప్రతి ఆవియ్యణలో జల్లా పశునంవర్ధక శాఖ అధికారి సి యాచ్ నరసింహులు, డాక్టర్ రాజప్ కిషోర్ వి.వి.యస్ పాల్గొన్నారు.

నాగ జగదీష్‌ను సత్కరించిన భీమవరం ఇన్చార్జ్ తోట సీతామాలక్ష్మి

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):- గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో భీమవరం నియోజకవర్గానికి రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఎన్నికల పరిశీలకులుగా మాజీ శాసనమండలి సభ్యులు రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బుద్ధ నాగ జగదీశ్వరరావు నియమించిన దగ్గర నుండి ఎన్నికలు పూర్తయ్యే వరకు కూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరం విజయానికి నియోజకవర్గంలో కూటమి పార్టీల నాయకులు తెలుగుదేశం జనసేన బిజెపి నమన్వయం చేసుకుంటూ గ్రాడ్యుయేట్స్ ఏ విధంగా కలవాలి వారి ఓటును మన అభ్యర్థికే వేసే విధంగా నిర్మాణాత్మమైన ఆదేశాలిస్తూ ఎప్పటికప్పుడు లోపాలను సరిదిద్దుతూ పోలింగ్‌లో ఏ విధంగా ముందుకు వెళ్లాలి అన్ని అధికమించి సమన్వయంతో నడిపినందుకు భీమవరం నియోజవర్గ ఇన్చార్జ్ మాజీ పార్లమెంట్ సభ్యులు శ్రీమతి తోట సీతామాలక్ష్మి శుక్రవారం భీమవరం నాయకుల సమక్షంలో నాగ జగదీష్‌కు శాలువాతో సత్కరించి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భీమవరం నియోజవర్గం తెలుగుదేశం పార్టీ రాష్ట్ర రచ్చ కార్పొరేషన్ డైరెక్టర్ ఈపూరి చంద్రశేఖర్, టిడిపి రాష్ట్ర కార్యదర్శి ఎంట్ర శ్రీనివాసరావు, అనకాపల్లి బాలకృష్ణ ఫ్యాన్స్ గౌరవ అధ్యక్షులు పాలిమేర నాయుడు, టీడీపీ నాయకులు భీమవరం నియోజవర్గం ఎలక్షన్ కమిటీ సభ్యులు టిడిపి నాయకులు. కనూరు వాసు, కనూరు లక్ష్మణరావు, కాంద్రేగుల గోపకృష్ణ లను సన్మానించారు.

ఘనంగా భాష్యంలో జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు

పిఠాపురం, (విశాఖ సమాచారమ్):- పిఠాపురం భాష్యం పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు అత్యంత ఘనంగా నిర్వహించారు.

పాఠశాల ప్రిన్సిపల్ శ్రీ పోలిపర్తి వేణు మరియు పాఠశాల సైన్స్ ఉపాధ్యాయులు సర్.సి. వి.రామన్ చిత్రపటానికి పూలమాల వేసి అంజలి ఘటించారు. పాఠశాలకు చెందిన విద్యార్థులు సుమారు 700 మంది విద్యార్థులు 470 ప్రాజెక్ట్ ప్రదర్శించారు..

భూకంప అలారం, మరియు చంద్రయాన్ -2, డ్రిప్ ఇరిగేషన్, వాటర్ సైకిల్, ఎన్విరాన్మెంటల్ ప్రాజెక్ట్ ప్రాజెక్టులు ఆకట్టుకున్నాయి.. విద్యార్థులు డాక్టర్ మరియు ల్యాబ్ టెక్నీషియన్ వేషధారణలో జ్ఞడ్ టెస్ట్ నిర్వహించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన విద్యాసంస్థల ఈస్ట్ జడ్ సి ఓ సునీత, పాఠశాల తల్లిదండ్రులు ఉపాధ్యాయులు విద్యార్థుల ప్రాజెక్టులు పరిశీలించి ప్రథమ ద్వితీయ బహుమతులు ప్రధానం చేశారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ పోలుపర్తి వేణు మరియు ప్రైమరీ హెచ్ఎం మాట్లాడుతూ ప్రతి విద్యా సంవత్సరము సి.వి రామన్ ఎఫెక్ట్ ప్రపంచానికి పరిచయమైన ఈ రోజున జాతీయ సైన్స్ దినోత్సవాన్ని జరుపుకోవడం మరియు అటువంటి గొప్ప వైజ్ఞానిక లక్షణాలు విద్యార్థులలో తీసుకువచ్చే విధంగా.. ఈ నమూనా ప్రాజెక్టులు ప్రదర్శిస్తున్నామని తెలియజేశారు.

ఎంపికైన ప్రాజెక్టుల విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు.

ఈ కార్యక్రమంలో జోనల్ క్యాంపు ఆఫీసర్ సునీత, పాఠశాల ప్రిన్సిపల్ వేణు మరియు అరుణ తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ కౌన్సిలర్ల బైఠాయింపు

పిఠాపురం, (విశాఖ సమాచారమ్):- మున్సిపల్ సాధారణ కౌన్సిల్ సమావేశంలో వైసీపీ కౌన్సిలర్లు వైస్‌ఛైర్మన్ గండేపల్లి సూర్యవతి పోడియం ముందు బైఠాయించారు.

ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నియోజకవర్గం అయినా పిఠాపురంలో పిఠాపురం అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ కార్యాలయం ఏర్పాటుకు పిఠాపురం మున్సిపాలిటీకి సంబంధించిన గెస్ట్ హౌస్ భవనాన్ని ఏ విధంగా పాడా కార్యాలయానికి ఇచ్చారని మున్సిపల్ కమిషనర్ నామ కనకారావును నిలదీత 50వేల పైబడిన ఓటర్లకు పిఠాపురం మున్సిపాలిటీ ప్రజలకు జవాబుదారీగా ఉన్న కౌన్సిలర్ కు కనిన విలువ లేకుండా వేసి పాడా కార్యాలయం ఏర్పాటుకు పనులు జరుగుతున్నాయని ప్రశ్నించారు.ఎట్టి పరిస్థితిలో మున్సిపల్ గెస్ట్ హౌస్ ని ప్రజలకు అందుబాటులో ఉండాల్సిందని కౌన్సిల్ అందరూ ముక్తకంఠంతో బయటాయించి నిరసన తెలియజేశారు. ల్లా అధికారైన, కలెక్టర్ అయిన కౌన్సిల్ ప్రమేయం లేకుండా నూతన కార్యాలయం ఏర్పాటుకు ఒక పార్టీకి చెందిన కార్యాలయమును కమిషనర్ స్థాయిలో ఉండి ఏ విధంగా ఏర్పాటు చేస్తారని కౌన్సిలర్లు నిరసన తెలియజేశారు.

కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాల అమలుకు కట్టుబడి ఉంది

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):- కూటమి ప్రభుత్వ బడ్జెట్ లో సంక్షేమంతో పాటు అభివృద్ధికి పెద్ద పీట వేసిందని రాష్ట్ర అర్బన్ ఫైనాన్స్ అండ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పీలా గోవింద సత్యనారాయణ అన్నారు.

ఈ బడ్జెట్ రాష్ట్రంలోని పేద, మధ్యతరగతి ప్రజల, రైతుల జీవితాలలో వెలుగులు నింపుతుంది .

బడ్జెట్ లో ఆదరణ పథకం కోసం 1000కోట్ల కేటాయింపు వలన రాష్ట్రంలోని చేతివృత్తుల వారికి ప్రయోజనం చేకూరుతుందన్నారు

బడ్జెట్ లో బీసీల సంక్షేమానికి రూ.47,456 కోట్లు కేటాయించడం ద్వారా నారా చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ లు బీసీల పక్షపాతి అని మరొకసారి రుజువు చేసుకున్నారని అన్నారు.బడ్జెట్ లో తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ పథకాలకు నిధుల కేటాయింపుపై పీలా హర్షం వ్యక్తం చేశారు.

శృంగవరంలో ఘనంగా సీతారాముల వారి తీర్థం

కే.కోటపాడు, (విశాఖ సమాచారమ్):- మండలంలోని శృంగవరం గ్రామంలో శుక్రవారం శ్రీ సీతారాముల తీర్థ మహోత్సవం ఘనంగా జరిగింది. గ్రామస్తులంతా ఉదయం నుండే సీతారాములవారిని సందర్శించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా బాలికల కబడ్డీ పోటీలను నిర్వహించారు. మాడుగుల ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి ఆటగాళ్లను పరిచయం చేసుకొని బాలికల కబడ్డీ పోటీలను ప్రారంభించారు. విజేతలకు నగదు బహుమతులను అందజేశారు. తెలుగుదేశం పార్టీ మండల పార్టీ అధ్యక్షులు రొంగలి మహేష్ మాజీ బీజేపీ అధ్యక్షులు కొట్టాన ఈశ్వరరావు, తెలుగుదేశం నాయకులు కనూరు సూర్యనారాయణ పూడి నారాయణమూర్తి నారెం తాతబాబు పాల్గొన్నారు.

శ్రీశ్రీశ్రీ సీతారామాంజనేయ తీర్థ మహోత్సవంలో పొల్గొన్న శాసనసభ్యులు బండారు సత్యనారాయణమూర్తి

కె.కోటపాడు, (విశాఖ సమాచారమ్):- మండలంలోని శృంగవరం గ్రామంలో శ్రీశ్రీశ్రీ సీతారామాంజనేయ తీర్థ మహోత్సవంలో మాడుగుల నియోజకవర్గ శాసనసభ్యులు శుక్రవారం బండారు సత్యనారాయణమూర్తి పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన మహిళల కబడ్డీ పోటీలను టాస్ వేసి ప్రారంభించి క్రీడాకారులను పరిచయం చేసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎన్డిఏ కూటమి మండల నాయకులు గ్రామ నాయకులు మరియు తదితరులు పాల్గొన్నారు.

అంధ యువతి వివాహానికి
సీఎం రూ.5 లక్షల ఆర్థికసాయం

అమరావతి, (విశాఖ సమాచారమ్):- తన వివాహానికి సాయం కోరిన ఓ అంధ యువతికి సీఎం చంద్రబాబు రూ.5 లక్షల సాయం అందించారు. కుప్పం మండలం రాళ్ల బుదుగూరుకు చెందిన ఆర్.నాగమణి దేవుడి చిన్న చూపుతో అంధురాలిగా జన్మించింది. అయినప్పటికీ ఆత్మస్థైర్యం, పట్టుదల, తల్లిదండ్రుల ప్రోత్సాహంతో ఎంఏ వరకూ చదువుకుంది. ఆమె అంధురాలు కావడం, కుటుంబం ఆర్థికంగా బాగా ఇబ్బందుల్లో ఉండటంతో వివాహమవ్వడం భారంగా మారింది. ఆ కుటుంబ ధీన పరిస్థితిని అర్థం చేసుకుని శాంతిపురం మండలం, వెంకటాపురం గ్రామానికి చెందిన భూపతి అనే యువకుడు నాగమణిని మనువాడేందుకు ముందుకొచ్చాడు. ఇటీవల నాగమణి ముఖ్యమంత్రిని భూపతితో కలిసి వచ్చి తన వివాహానికి ఆర్థిక సాయం చేయాలని కోరింది. స్పందించిన సీఎం చంద్రబాబు వివాహ ఖర్చుల నిమిత్తం రూ.5 లక్షలు ప్రకటించారు. ఆ మేరకు సీఎం చంద్రబాబును కలిసి చెక్కు అందుకున్నారు. నాగమణిని వివాహం చేసుకుని తోడ్పాటుగా ఉండేందుకు ముందుకువచ్చిన భూపతిని సీఎం అభినందించారు. కాబోయే దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు.

ఉగాదికి పట్టాలెక్కుతున్న పీ4 విధానం

పేదల సాధికారతే లక్ష్యంగా వినూత్న కార్యక్రమం ఆగస్టు కల్లా 5 లక్షల కుటుంబాల ధృవీకరణ పూర్తి ముందుగా నాలుగు గ్రామాల్లో పైలెట్ ప్రాజెక్టు

అమరావతి, (విశాఖ సమాచారమ్):- అట్టడుగున ఉన్న పేదల సాధికారత కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదిస్తున్న పీ4 కార్యక్రమానికి ఉగాది నుంచి శ్రీకారం చుడుతోంది. పేదలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు పీ4 విధానాన్ని ప్రవేశ పెడుతోంది. రాష్ట్ర ప్రభుత్వం ప్రస్తుతం వివిధ వర్గాలకు అందిస్తున్న పథకాలకు అదనంగా ఈ కార్యక్రమం ద్వారా అట్టడుగున ఉన్న వారికి మరింత చేయూతను ఇచ్చే ప్రయత్నం చేస్తోంది. దీనికి సంబంధించి 'పీ4, ఫ్యామిలీ ఎంపవర్‌మెంట్ - బెనిఫిట్ మేనేజ్‌మెంట్ సిస్టమ్'పైన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికార బృందంతో కలిసి కసరత్తు చేస్తున్నారు.

పేదరికం లేని రాష్ట్రమే లక్ష్యం

సంపదలో పైవరునలో ఉన్న కుటుంబాలు సమజంలో అట్టడుగున ఉన్న కుటుంబాలకు, మద్దతుగా నిలబడటమే పీ4 విధానం, ముఖ్య ఉద్దేశం. ఇందుకు నిర్మాణాత్మక, స్థిరమైన విధానం ఉండాల్సిన అవశ్యకతను ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

ఉగాది నాటికి అమల్లోకి...

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తలపెట్టిన పీ4 విధానం ఈ ఉగాది నాటికి కార్యరూపం దాల్చేందుకు సన్నాహాలు చేస్తున్నారు. మొదటగా రాష్ట్రంలోని 4 గ్రామాల్లో పీ4 విధానాన్ని పైలెట్ ప్రాజెక్టు గా అధికారులు రూపొందించారు. ఈ పైలెట్ ప్రాజెక్టులో 5,869 కుటుంబాలకు లబ్ధి పొందుతాయి.

కుటుంబాల ధృవీకరణ

ఈ విధానం ద్వారా లబ్ధి పొందేందుకు అర్హత ఉన్న కుటుంబాలను జిఎస్‌డబ్ల్యుఎస్ డేటాబేస్, హౌస్‌హోల్డ్ సర్వే, గ్రామసభ ధృవీకరణ ద్వారా గుర్తించడం జరుగుతోంది. 2 ఎకరాల మాగాణి లేదా 5 ఎకరాలు మెట్ట భూమి ఉన్న భూ యజమానులను, ప్రభుత్వ ఉద్యోగులను, ఆదాయపు పన్ను చెల్లిస్తున్నవారిని, ఫోర్ వీలర్ మోటార్ ఉన్నవారిని, 200 యూనిట్లు కన్నా ఎక్కువ విద్యుత్ వినియోగిస్తున్న వారిని, మున్సిపల్ ఏరియాలో సొంత ఆస్తి ఉన్నవారిని, ఆర్థికంగా ఉన్నతంగా ఉన్న కుటుంబాల వారిని ఈ కార్యక్రమం నుంచి మినహాయించారు. తద్వారా నిజంగా పేదరికంలో ఉన్నవారికి సాయం అందచేయవచ్చని ప్రభుత్వం భావిస్తోంది. దీంతో రాష్ట్రంలోని 40 లక్షల కుటుంబాలు పీ4కు అర్హులుగా ప్రాథమికంగా నిర్ధారించారు.

హౌస్ హోల్డ్ సర్వే

హౌస్ హోల్డ్ సర్వే మొదటి దశ కింద రాష్ట్రంలో 10 జిల్లాల్లో ఫిబ్రవరి 20 నుంచి సర్వే జరుగుతోంది. ఇది మార్చి 28 పూర్తవుతుంది. ఈ పది జిల్లాల్లో 52 లక్షల కుటుంబాలు ఉంటే 27 లక్షల కుటుంబాల సర్వే పూర్తయ్యింది. రెండో దశ కింద రాష్ట్రంలో మిగిలిన 16 జిల్లాల్లో హౌస్ హోల్డ్ సర్వే మార్చి 8 నుంచి మొదలుపెట్టి మార్చి 18 నాటికి పూర్తి చేస్తారు. ఈ 16 జిల్లాల్లో 76 లక్షల కుటుంబాలను సర్వే చేయాల్సి ఉంది. పేద కుటుంబాలకు ఇప్పటికే అందుతున్న వివిధ ప్రభుత్వ పథకాలకు అదనంగా వారి సాధికారత కోసం పీ4 విధానం ద్వారా సాయం చేయనున్నారు. ఈ సర్వేలు అట్టడుగున ఉన్న వారిని గుర్తించడానికే తప్ప...పీటి ఆధారంగా ఇప్పటికే ప్రభుత్వ పథకాలు పొందుతున్న లబ్ధిదారులపై ఎటువంటి మార్పులు చేయరు.

లబ్ధిదారుల ధృవీకరణ పూర్తి అయిన తర్వాత సమృద్ధి బంధనమ్ ప్లాట్‌ఫామ్‌లో ఆయా కుటుంబాల వివరాలు పొందుపరుస్తారు. లబ్ధి పొందాల్సిన కుటుంబాలతో సాయం చేసే కుటుంబాలను అనుసంధానించడమే ప్రభుత్వ పాత్రగా ఉంటుంది. ఎక్కడా ప్రభుత్వం నేరుగా ఆర్థిక కార్యకలాపాలు నిర్వహించదు. మ్యాచింగ్, ఎనర్జింగ్, ట్రాకింగ్...వరకే ప్రభుత్వ పాత్ర ఉంటుంది. ఇందులో ఎటువంటి ఒత్తిడి ఉండదు....స్వచ్ఛందంగా ఆయా కుటుంబాలు, వ్యక్తులు ఈ కార్యక్రమంలో భాగస్వాములు కావచ్చు.

'పీ4'లోకి 5 లక్షల కుటుంబాలు

ఈ ఉగాదికి ముఖ్యమంత్రి చేతుల మీదుగా అమల్లోకి రానున్న ఈ కార్యక్రమంలో ఈ ఏడాది ఆగస్టు నాటికి 5 లక్షల అభిలాషి కుటుంబాలను 'సమృద్ధి బంధనమ్' కింద తీసుకువచ్చేలా ప్రభుత్వం ప్రయత్నిస్తోంది.

మహా శివరాత్రి కి పారమ్మ కొండ ఆదాయం 5.33 లక్షలు

సాలూరు, (విశాఖ సమాచారమ్):- సాలూరు నియోజకవర్గం పాచిపెంట మండలం పెద చీపురు వలస గ్రామం వద్ద కొండపై వెలిసిన మహాశక్తి కుండలిని స్వరూపం శ్రీ శ్రీ శ్రీ పారమ్మ తల్లి ఆలయం లో మహాశివరాత్రి రోజున ఆదాయం ఐదు లక్షల 33 వేల రూపాయలు వచ్చినదని ఈవో టి రమేష్ తెలియ జేశారు. మహాశివరాత్రి పర్వదినాన టెంకాట్లు, డొనేషన్ కలిపి రెండు లక్షల 66 వేల రూపాయలు, హుండీ ఆదాయం లక్ష 83 వేల నాలుగు వందల ఆరు రూపాయలు, తలనీలాలు ఇరవై తొమ్మిది వేల ఐదు వందలు రూపాయలు, కొబ్బరికాయలు ఆదాయం ,నలబై మూడు వేల ఐదు వందలు రూపాయలు, పార్కింగ్ పదిహేను వేల రూపాయలని ఈవో టి రమేష్ తెలిపారు. మొత్తం ఐదు లక్షల ముప్పై రెండు వేల తొమ్మిది వందల ఏడు రూపాయలు ఆదాయం వచ్చిందని తెలియజేశారు.

శూన్య వివక్ష దినం. (మార్చి 1)

ZERO DISCRIMINATION DAY

ఎయిడ్స్ వ్యాధిని పూర్తిగా నిర్మూలించేందుకు గాను ' యూని ఎయిడ్స్' ఐక్యరాజ్యసమితి లోని 11 ఇతర అంగాలను కలిపి పనిచేస్తోంది. వివిధ వర్గాల ప్రజల పట్ల మనం చూపుతున్న వివక్ష వారిని ఎచ్.ఐ.వి/ఎయిడ్స్ కు సంబంధిత వైద్య పరీక్షలు చేయించుకునేందుకు ముందుకు రానీయడం చేస్తోంది. తద్వారా వారు ఆ వ్యాధిని ఇతరులకు వ్యాపింపచేయడమో,వైద్యం లేక మరణించడమో జరుగుతోంది. ఇకనుండి కొత్తగా ఎవరికీ ఎచ్.ఐ.వి సోకకుండా చూడాలని,కొత్తగా ఎయిడ్స్ సంబంధిత మరణాలు సంభవించకుండా జాగ్రత్తలు తీసుకోవాలని' యూని ఎయిడ్స్'కంకణం కట్టుకుంది.అందుకే 'శూన్య వివక్ష దినం'పాటించడం మొదలైంది. శూన్య వివక్ష ప్రచారాన్ని 2013 ప్రపంచ ఎయిడ్స్ దినం డిసెంబర్ 1 వ తేదీన నోబెల్ శాంతి బహుమతి గ్రహీత డా.అంగసాన్ సూకీ ' ప్రారంభించారు.'శూన్య వివక్ష దినం' ప్రపథమంగా ప్రపంచమంతటా 2014 మార్చి 1 న ఆచరించారు.ఇకనుండి ప్రతి సంవత్సరం మార్చి 1 న శూన్య వివక్ష దినం పాటించనున్నట్లు ప్రకటించారు. వ్యక్తులు ఎలా కనిపిస్తున్నా, ఎక్కడనుండి వచ్చిన వారైనా,వారు ఎవరిని ఇష్టపడుతున్నా వారికి గౌరవప్రదంగా సంపూర్ణంగా జీవించే హక్కు ఉన్నదనే విషయాన్ని శూన్య వివక్ష దినం ప్రచారం చేస్తోంది. రూపాంతరానికి చిహ్నమైన సీతాకోక చిలుక ను శూన్య వివక్ష కు గుర్తుగా స్వీకరించారు.ఆరోగ్య హక్కు,గౌరవంగా జీవించే హక్కు అందరవి. రెగ, మతం, జాతీయత, వైకల్యం, వయస్సు, లింగం,సెక్స్ అలవాట్లను బట్టి వివక్ష చూపడం వారి మానవహక్కుల్ని కాలరాయడమే ఈ వివక్ష కనిపించినప్పుడు దానిని ఖండిస్తూ,వివక్షకకు గురైన వారిని మనం ఆదరించాలి. ఈ వివక్ష పోతే వారు ఆరోగ్యంతో జీవిస్తారు,సమాజం ఆరోగ్యంతో వర్ధిల్లుతుందని తెలుసుకుందాం.వివక్షలేని సమాజాన్ని నిర్మిద్దాం.

డా.జె.వి.ప్రమోద్ కుమార్
పైడిమెట్ట ,9490833108.

సినిమా

బధిర యువతిగా
పూజ?

తమిళ చిత్రసీమలో ప్రస్తుతం పూజా హెగ్డే హవా కనిపిస్తోంది. అమె.. సూర్య కలిసి నటించిన 'రెట్రో' మేలో విడుదల కానుంది.. విజయ్‌తో చేస్తున్న 'జన నాయగన్', లారెన్స్‌తో చేస్తున్న 'కాంచన 4' చిత్రీకరణ దశలో ఉన్నాయి. వీటితో పాటు రజనీకాంత్ 'కూలీ' సినిమాలోనూ ఓ ప్రత్యేక గీతంలో సందడి చేస్తున్న సంగతి తెలిసిందే. అయితే ఇప్పుడు 'కాంచన 4'కు సంబంధించి ఓ ఆసక్తికర విషయం బయటకొచ్చింది. లారెన్స్ ప్రధాన పాత్రలో నటిస్తూ.. స్వయంగా తెరకెక్కిస్తున్న ఈ పాన్ ఇండియా చిత్రంలో పూజా సవాల్‌తో కూడిన పాత్ర పోషించనున్నట్లు తెలిసింది. అమె దీంట్లో బధిర యువతిగా కనిపించనున్నట్లు సమాచారం. అంతేకాదు అమె డీగ్లామర్ లుక్‌లో కనిపిస్తుందని తెలుస్తోంది. ప్రస్తుతం చిత్రీకరణ దశలో ఉన్న ఈ చిత్రంలో పూజా తో పాటు నోరా ఫతేహి మరో నాయికగా సందడి చేస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది.

'డకాయిట్'తో టాలీవుడ్‌ను పలకరించనున్న బాలీవుడ్ దర్శకుడు

అడివిశేష్ ప్రధాన పాత్రలో తెరకెక్కు తోన్న చిత్రం 'డకాయిట్'. షానీల్ డియో దర్శకత్వం వహిస్తున్నారు. వైవిధ్యమైన కథతో రూపొందుతున్న ఈ చిత్రంలో బాలీవుడ్ దర్శకుడు అను రాగ్ కశ్యప్ కీలకపాత్రలో కనిపిం చనున్నారు. ఈ చిత్రంతో ఆయన టాలీవుడ్‌కు ఎంట్రీ ఇస్తుండడం విశేషం.

హిందీ, తెలుగు భాషల్లో ఏకకాలంలో చిత్రీకరిస్తున్న ఈ చిత్రంలో అనురాగ్ కశ్యప్ పోలీసు ఆఫీసర్ స్వామి పాత్రలో కనిపించనున్నారు. ఈ విషయాన్ని తెలుపుతూ అడివి శేష్ పోస్ట్ పెట్టారు. 'దీక్షల్ ఉన్న పోలీసు నన్ను పట్టుకుంటారట. నన్ను పట్టుకోవాలంటే దేవుడే దిగి రావాలేమో' అని రాసుకొచ్చారు. డకాయిట్‌తో తెలుగు పరిశ్రమకు పరిచయం కావడం ఎంతో ఆనందంగా ఉందని అనురాగ్ కశ్యప్ పోస్ట్ పెట్టారు. ప్రస్తుతం దీని షూటింగ్ శరవేగంగా జరుగుతోందన్నారు. 'డకాయిట్... ఒక ప్రేమకథ' పేరుతో ఇది రానుంది. ఇందులో అడివి శేష్ సరసన మృణాల్ ఠాకూర్ నటిస్తున్నారు.

ప్రస్తుతం అడివి శేష్ 'డకాయిట్'తో పాటు 'జి2'తోనూ బిజీగా ఉన్నారు. 'గూఢచారి' సినిమాకి సిక్వెల్‌గా రూపొందుతోంది. 'గూఢచారి' సినిమా షూటింగ్ మొత్తం భారతదేశంలోనే జరగ్గా, 'జి2' చిత్రీకరణ కథాస్థాయికి ఏమాత్రం తగ్గకుండా, సాధ్యమైనంత ఉన్నతంగా తెరకెక్కించాలను కుంటోంది టీమ్. అందుకే ఈ సినిమాకి సంబంధించిన యాక్షన్ సన్నివేశాలను ఫ్రాన్స్, స్విట్జర్లాండ్, పోలండ్, ఇటలీ వంటి దేశాల్లో షూట్ చేస్తున్నారు. రూ.100 కోట్ల బడ్జెట్‌తో ఇది రూపొందుతుంది.

బాబీ దేవోల్ పాత్ర అలా క్రియేట్ చేయడానికి కారణమదే: సందీప్ రెడ్డి వంగా

'యానిమల్'తో బాక్సాఫీస్ వద్ద విజయాన్ని అందుకున్నారు దర్శకుడు సందీప్ రెడ్డి వంగా. యాక్షన్ డ్రామా ఫిల్మ్‌గా రూపొందిన ఈ సినిమా విడుదలైనప్పుడు ప్రతి నాయకుడి పాత్ర గురించే అందరూ మాట్లాడుకున్నారు. విలనను బధిరుడిగా చూపించడాన్ని సినీ ప్రముఖులు సైతం మెచ్చుకున్నారు. సినిమాలో ఎంతో కీలకమైన ఆ పాత్రను అవిధంగా చూపించడం వెనకున్న అంతర్యం గురించి తాజా ఇంటర్వ్యూలో సందీప్‌రెడ్డి వంగా స్పందించారు.

"యానిమల్'లో అబ్రార్ పాత్రలో కనిపించి ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నారు బాబీ దేవోల్. స్క్రీన్‌పై కనిపించేది కొంత సమయమే అయినప్పటికీ తన ప్రదర్శనతో ఆయన అందరి దృష్టిని ఆకర్షించారు. ఇందులో ఆయన పాత్రను బధిరుడిగా ఎందుకు చూపించారంటూ చాలామంది నన్ను అడిగారు. నా ఉద్దేశం ఒక్కటే.. సాధారణంగా మన సినిమాల్లో విలన్ అంటేనే ఇలాగే ఉంటారు అనే ముద్ర పడిపోయింది. హీరో, విలన్ తిట్టుకోవడం, సినిమా చివరి వరకూ వారిద్దరి మధ్య మాటల యుద్ధాలు ఉంటుంటాయి. ఈ క్రమంలోనే మా సినిమాలో ప్రతి నాయకుడి పాత్రను విభిన్నంగా చూపించాలనుకున్నా. అందుకే ఆ పాత్రను అలా సృష్టించా. ఆ ఆలోచన నాకెంతో కొత్తగా అనిపించింది" అని సందీప్ రెడ్డి వంగా తెలిపారు.

2023లో విడుదలైన ఈ సినిమా అంతటా విజయాన్ని అందుకుంది. ఈ సినిమా తర్వాత బాబీదేవోల్‌కు బాలీవుడ్‌లోనే కాకుండా తెలుగులోనూ అవకాశాలు సొంతం చేసుకున్నారు. ఇందులో నటించడంపై బాబీదేవోల్ సైతం గతంలో స్పందించారు. ఈ సినిమాతో తన కెరీర్ తిరిగి మొదలైందని అన్నారు. తన పాత్రకు వచ్చిన స్పందనపై ఆనందం వ్యక్తంచేశారు. ప్రస్తుతం ఆయన చేతిలో 'జన నాయగన్', 'హరిహర వీరమల్లు', 'అల్ఫా' చిత్రాలు ఉన్నాయి.

మరో ఓటీటీలోకి 'ప్రతినిధి 2'..

నారా రోహిత్ హీరోగా రాజకీయ నేపథ్యంలో రూపొందిన సినిమా 'ప్రతినిధి 2'. ఆయన గతంలో నటించిన 'ప్రతినిధి'కి సీక్వెల్‌గా పాత్రికేయుడు మూర్తి దేవప్పగు తెరకెక్కించారు. ఇప్పటివరకు 'ఆహా' వేదికగా అందుబాటులో ఉన్న ఈ చిత్రం ఇప్పుడు మరో ఓటీటీలోనూ స్ట్రీమింగ్‌కు వచ్చింది. నన్ నెక్స్‌లోనూ ఈ సినిమా అందుబాటులోకి వచ్చినట్లు తెలుపుతూ నంన్న పోస్ట్ పెట్టింది. 'సత్యం కోసం పోరాటం చేసే ఒక మనిషి కథ' అంటూ నన్ నెక్స్ట్ తన పోస్టల్ రాసింది.

కథేంటంటే: నిజాన్ని నిర్భయంగా వెలుగులోకి తీసుకొచ్చి ప్రశ్నించే జర్నలిస్ట్ చే ఆలియాస్ చేతన్ (నారా రోహిత్). చిన్నప్పుడు తన జీవితంలో జరిగిన సంఘటనలు ఆయన గమ్యాన్ని నిర్దేశిస్తాయి. ఫ్రీలాన్స్ జర్నలిస్ట్‌గా పనిచేసే చేతన్ ఎన్.ఎన్.ని ఛానల్ ఏరికోరి సీఈఓగా నియమిస్తుంది. రాజకీయ నాయకులు చేస్తున్న అక్రమాలని చాకచక్యంగా వెలుగులోకి తీసుకొస్తూ వారి జీవితాల్నే ప్రభావిత చేస్తాడు. అదే సమయంలో ముఖ్యమంత్రి ప్రజాపతి (సచిన్ ఖేడ్కర్)పై హత్యాయత్నం జరుగుతుంది. మరి, ఆ హత్య వెనక ఉన్నది ఎవరు? సీబీఐ పరిశోధనలో ఎలాంటి విషయాలు వెలుగులోకి వచ్చాయి? చేతన్ చేసిన పోరాటం ఏంటి? అన్నది మిగతా కథ.

రాష్ట్ర పండగగా నూకాలమ్మ జాతర



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్ ప్రతినిధి):- ఏపీ అసెంబ్లీలో మాజీ మంత్రి, అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ని కలిసి నూకాలమ్మ జాతరను రాష్ట్ర పండుగగా ప్రకటించాలని కోరారు. తక్షణమే తన వ్యక్తిగత కార్యదర్శి రవిచంద్ర ని పిలిచి నూకాలమ్మ జాతరను రాష్ట్ర పండుగగా ప్రకటించడం కోసం ఏర్పాట్లు చేయమని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అనకాపల్లి పార్లమెంటు సభ్యులు సిఎం రమేష్, హిందూపురం శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణ, కేంద్ర మంత్రి కింజరపు రామ్మోహన్ నాయుడు కూడా పాల్గొన్నారు. కోరిన వెంటనే నూకాలమ్మ జాతరను రాష్ట్ర పండుగగా గుర్తించాలని ముఖ్యమంత్రి తో మాట్లాడిన ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ కి కొణతాల రామకృష్ణ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

మంచు ముసుగులో మన్యం - ఒక్కరోజులో వాతావరణం లో మార్పు

జి మాడుగుల, (విశాఖ సమాచారమ్):- నిన్నటి వరకు చలితో ఇబ్బంది పడ్డ మన్యం శుక్రవారం నాటికి వాతావరణం మారిపోయా మంచుపొరలు కమ్ముకొన్ని 9గంటలయిన వాహన దారులు లైట్లు వేసుకొని ప్రయాణం సాగించారు.గత కొద్ది రోజులు నుంచి చలి తో ప్రజలు ఇళ్లనుంచి బయటకు రావడానికి ఇబ్బంది పడ్డారు. ఇప్పుడు చలి తగ్గి మంచు విస్తరముగా కురవడం, మంచు తగ్గిన వెంటనే ఒక్కసారి గా ఎండ తీవ్రత పెరిగింది.ఒక్కసారి గా. వాతావరణం మారిపోవడం ఎండలు తీవ్రత ఎక్కువ గా ఉంటుందని ప్రజలు భయపడుతున్నారు.

రాష్ట్ర పండగగా నూకాలమ్మ జాతర

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):- మాజీ మంత్రి అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ అసెంబ్లీలో శుక్రవారం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కలిసి అనకాపల్లి నూకాలమ్మ జాతరను రాష్ట్ర పండుగ ప్రకటించాలని కోరారు. తక్షణమే తన వ్యక్తిగత కార్యదర్శి రవిచంద్ర ని పిలిచి నూకాలమ్మ జాతరను రాష్ట్ర పండుగగా ప్రకటించడం కోసం ఏర్పాట్లు చేయమని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అనకాపల్లి పార్లమెంటు సభ్యులు సిఎం రమేష్ , హిందూపురం శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణ మరియు కేంద్ర మంత్రి కింజరపు రామ్మోహన్ నాయుడు కూడా పాల్గొన్నారు. కోరిన వెంటనే నూకాలమ్మ జాతరను రాష్ట్ర పండుగగా గుర్తించాలని ముఖ్యమంత్రి తో మాట్లాడిన ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ కి కొణతాల రామకృష్ణ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

ఇంద్రకీలాద్రిపై ఘనంగా వివిధ పూజా కార్యక్రమాలు

విజయవాడ, (విశాఖ సమాచారమ్):- మహా శివరాత్రి ఉత్సవాల సందర్భంగా శుక్రవారం ఇంద్రకీలాద్రి శ్రీ మల్లేశ్వర స్వామి ఆలయం లో ఉదయం 8 గంటల నుండి మండపారాధన, కలశారాధన, మూల మంత్ర హవనాలు, హారతి, మంత్ర పుష్పం, తీర్థ ప్రసాద వినియోగం వైభవం గా జరిగింది. అనంతరం ఉదయం 9 నుండి మహా శివరాత్రి ఉత్సవ పూర్ణాహుతి, ధాన్యకోట్లోత్సవం, వసంతోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి కె. రామచంద్ర మోహన్, స్థానాచార్య వి.శివప్రసాద్ శర్మ, వైదిక కమిటీ సభ్యులు పాల్గొన్నారు. అనంతరం శివాలయం నుండి దేవతామూర్తులతో దుర్గా ఘాట్ చేరి, పవిత్ర కృష్ణానదిలో అవభృతోత్సవ కార్యక్రమం నిర్వహించారు. కాగా మార్చి 1వ తేదీ నుంచి 3వ తేదీ వరకు రాత్రి 7గంటలకు ద్వారక ప్రదక్షిణలు, పవళింపు సేవలు జరుగుతాయని ఆలయ కార్యనిర్వహణాధికారి వారి కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపింది.

పదవీ విరమణ పొందిన ఏఎస్ఐ అడారికి ఘనంగా సన్మానం

జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్ బ్యూరో):- అనకాపల్లి జిల్లా పోలీసు విభాగంలో నిరంతరం విధులు నిర్వర్తించి, పదవీ విరమణ పొందిన ఎస్.బి ఏ.ఎస్.ఐ అడారి వెంకట సన్యాసిరావు కి జిల్లా పోలీసు కార్యాలయంలో ఘనంగా ఆత్మీయ వీడ్కోలు మరియు సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా, పదవీ విరమణ పొందిన ఏఎస్ఐ అడారి వెంకట సన్యాసిరావు ని ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, అడారి వెంకట సన్యాసిరావు సుదీర్ఘకాలంగా పోలీసు శాఖలో అంకితభావంతో విశేష సేవలు అందించారని, క్రమశిక్షణతో, నిబద్ధతతో విధులు నిర్వహించడంతోపాటు, ప్రజలకు అవగాహన సేవలు అందించారని ప్రశంసించారు. పోలీసు ఉద్యోగం ఒత్తిడితో కూడుకున్నదైనా, సమాజ రక్షణ కోసం సేవ చేయడం గొప్ప గౌరవంగా అభివర్ణించారు.పదవీ విరమణ పొందిన ఏఎస్ఐ సుమారు 35 సంవత్సరాలు వివిధ హోదాల్లో విధులు నిర్వహించి, పోలీసు శాఖకు విశేష సేవలు అందించారని ఎస్పీ కొనియాడారు. పదవీ విరమణ అనంతరం కుటుంబ సభ్యులతో ఆరోగ్యంగా, ఆనందంగా గడపాలని ఆకాంక్షించారు. అలాగే, అవసరమైనప్పుడు పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ తో పాటు అదనపు ఎస్పీలు ఎం.దేవ ప్రసాద్, ఎల్.మోహన రావు, ఎస్.బి డీఎస్పీ బి.అప్పారావు, ఏ.ఓ ఏ.రామ కుమార్, ఇన్స్పెక్టర్లు లక్ష్మణ మూర్తి, బాల సూర్యరావు, రమేష్, రామకృష్ణరావు, ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది, పదవీ విరమణ పొందిన అధికారుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

మాడుగుల కళాశాలలో ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం

వి.మాడుగుల, (విశాఖ సమాచారమ్):- స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం నాడు జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సి వి ఎస్ ఎస్ శాస్త్రి నోబెల్ పురస్కార గ్రహీత సర్ సివి రామన్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో శాస్త్రి అధ్యక్షోపన్యాసం చేస్తూ నేడు ప్రపంచం పాయితున్న సాంకేతిక విజ్ఞాన యొక్క పాత్ర ముఖ్య భూమిక పోషిస్తుందని భవిష్యత్తులో అన్ని రంగాలలో శాస్త్ర సాంకేతిక విజ్ఞాన రంగాలు ప్రముఖ పాత్ర పోషిస్తాయన్నారు. కళాశాల వైస్ ప్రిన్సిపల్ జయలక్ష్మి మాట్లాడితూ శాస్త్ర సాంకేతిక అభివృద్ధి పర్యావరణహితంగా ఉండాలన్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ప్రభుత్వ డిగ్రీ కళాశాల నర్సీపట్నం ఫిజిక్స్ విభాగాధిపతి ఎస్.ఎస్ కృష్ణ

సర్ సివి రామన్ జీవిత విశేషాలు ఆతను చేసిన పరిశోధన , సైన్స్ రంగంలో చేసిన కృషిని విద్యార్థులకు విశదీకరించారు.జాతీయ సైన్స్ దినోత్సవం నందర్భంగా కళాశాల విద్యార్థుల అనుసాకుమారి, రమ్య, గౌతమి, తరుణ్, జయచంద్ర, శ్రావణి, పరలక్ష్మి,ఏసు కుమారి, మల్లీశ్వరి తదితరులు ప్రసంగాలు మరియు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా శాస్త్ర సాంకేతిక రంగాల్లో భారతదేశ కృషి ని వివరించారు.

ఈ సందర్భంగా కళాశాలలో విద్యార్థులు విజ్ఞాన ప్రదర్శన ఏర్పాటు చేశారు. ఇది విశేషంగా విద్యార్థులను అతిథులను ఆకట్టుకుంది.

ఈ కార్యక్రమానికి కళాశాల ఫిజిక్స్ ఉపన్యాసకులు ఏ వి ఆర్ ప్రసాదరావు సమన్వయ కర్త గా వ్యవహరించారు. వ్యాఖ్యాతగా తెలుగు ఉపన్యాసకులు డాక్టర్ పులవర్తి సైదిరాజు వ్యవహరించారు.రాజనీతి శాస్త్ర ఉపన్యాసకులు బి.రాజు వందన సమర్పణ చేశారు.ఈ కార్యక్రమం జ్యోతి ప్రజ్వలన తో ప్రారంభమై విద్యార్థుల అధ్యాపకుల జాతీయగీతాలపన తో ముగిసింది.

ఈ కార్యక్రమంలో కళాశాల ఇతర ఉపన్యాసకులు డాక్టర్ జె పరిమళి, వి అప్పలనాయుడు బి.నారాయణ, ఎం. రాంకుమార్, ఎన్. నాగేశ్వరరావు, కిశోర్ కుమార్, బోధనేతర సిబ్బంది సులేమాన్ శ్రీనివాస్ మరియు విద్యార్థుల ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథి ఎన్ఎన్ కృష్ణ ను కళాశాల ప్రిన్సిపల్ అధ్యాపకులు, విద్యార్థులు మరియు దృశ్యాలువాళ్ తో ఘనంగా సత్కరించారు.

250 కిలోల గంజాయితో ఒకరి అరెస్ట్

జి.మాడుగుల, (విశాఖ సమాచారమ్):- అల్లూరి సీతారామరాజు జిల్లా మండల కేంద్రమైన జి మాడుగుల సమీపంలోని ఉరుము జంక్షన్ వద్ద ఆటోలో తరలిస్తున్న 250 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకొని ఒకరిని అరెస్ట్ చేసినట్లు సీఐ శ్రీనివాసరావు తెలిపారు. శుక్రవారంనాడు ఉరుము జంక్షన్ వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా ఆటోలో తలుస్తున్న 250 కిలోల గంజాయి పట్టుబడిందని అని ఆయన తెలిపారు. గంజాయి తరలిస్తున్న మండలంలోని లువ్వ సింగి.పంచాయతీ సొంగ లోయ గ్రామానికి చెందిన కొండపల్లి పిన్నయ్య ఆరెస్టు చేసి కేసు నమోదు చేసి రిమండ్ తరలించామని ఆటో స్వాధీనం చేసుకున్నామని గంజాయి విలువ 12 లక్షల ఉంటుందని ఆయన తెలిపారు. మరొకరు పరారీలో ఉన్నారని తెలిపారు.

కేజీహెచ్ ప్రసూతి వార్డును సందర్శించిన ఎస్పీపీసీఆర్ సభ్యులు సీతారాం

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):- కెజిహెచ్ ప్రసూతి విభాగంలో ఇద్దరు పిల్లల తారుమారుపై ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ కు తక్షణ నివేదికను అందించాల్సిందిగా ఆదేశాలు జారీ చేసినట్లు కమిషన్ సభ్యులు గొండు సీతారాం తెలిపారు.

శుక్రవారం కింగ్ జార్జి ఆసుపత్రి లోని ప్రసూతి వార్డును సందర్శించి సంభందిత ఆడ,మగ పిల్లల ఆరోగ్య పరిస్థితులపై అడిగి తెలుసుకున్నారు,అలాగే ఇద్దరు తల్లులు,వారి కుటుంబ సభ్యులతో వేర్వేరుగా మాట్లాడారు,అనుమానాలు ఏమైనా వ్యక్తపరుస్తున్నారా,తమ కమిషన్ కు ఫిర్యాదులను ఏమైనా అందిస్తారా అని అడిగారు,అనంతరం సీతారాం మాట్లాడుతూ ఆసుపత్రిలో పిల్లలు తారుమారు జరిగిందన్న వార్త పత్రికల్లో,సోషల్ మీడియాలో వస్తుండడంపై విచారం వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు,దీంట్లో వైద్యాధికారులు నిర్లక్ష్యం ఏమైనా ఉంద,నర్సింగ్ సిబ్బంది,ఆయాలు ఇతర సిబ్బంది ప్రత్యక్ష,పరోక్ష పాత్రలు ఏమైనా ఉన్నాయా అన్న కోణంలో ఆసుపత్రి పర్యవేక్షణ అధికారులు,పరిపాలనా అధికారులు దర్యాప్తు జరిపి నివేదిక అందించాలని ఆదేశించినట్లు చెప్పారు,నివేదిక ఆధారంగా సంభందిత వైద్యాధికారులు,సిబ్బంది పాత్ర గనుక ఉందని తేలితే ఇటువంటివి భవిష్యత్ లో పునరావృతం కాకుండా వివిధ క్రమశిక్షణ చర్యలతో పాటు క్రిమినల్ చర్యలు చేపట్టేలా జిల్లా కలెక్టర్, నగర పోలీసు కమిషనర్,రాష్ట్ర ప్రభుత్వానికి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ వివిధ సిఫారసులు చేయనున్నట్లు సీతారాం తెలిపారు.

ప్రసూతి వార్డును సందర్శించిన వారిలో ఆసుపత్రి సిఎస్ఆర్ఎంఓ,డాక్టర్ మెహర్ కుమార్,ప్రసూతి వార్డు వైద్యుల ప్రొఫెసర్ ఐ.వాణి,అసిస్టెంట్ ప్రొఫెసర్ కె. శ్యామల, గ్రేడ్ 1 నర్సింగ్ సూపరింటెండెంట్ ని.హెచ్. పద్మ, బి.నురేష్,ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సచివాలయంలో ఆధార్ సేవలు వేగవంతం

బుచ్చయ్యపేట, (విశాఖ సమాచారమ్):- మండలంలోని తైపురం సచివాలయం లో ఆధార్ సేవలు వేగవంతం గా జరుగుతున్నాయి. తైపురం గ్రామ సచివాలయం, ఆర్. శివరాంపురం సచివాలయాల్లో ప్రతినెల చివరి రెండువారాలు ఆధార్ సేవలు నిర్వహిస్తున్నారని పంచాయతీ కార్యదర్శి గుర్రం కేదేశ్వరరావు తెలిపారు. అయన స్థానిక విలేకరుల తో మాట్లాడుతూ ఆధార్ సేవలు మొబైల్ నెంబర్ లింక్, పుట్టిన తేదీలు మార్పులు, బయోమెట్రిక్ అప్డేట్ లు సేవలు అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమం లో డిజిటల్ అసిస్టెంట్ నాగేశ్వరరావు, వెల్ఫేర్ అసిస్టెంట్ అప్పారావు, మహిళా పోలీస్ దివ్య, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

గాయత్రీ కళాశాలలో ఘనంగా నేషనల్ సైన్స్‌డే

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):- స్థానిక యం.వి.పి. కాలనీలో గాయత్రీ విద్యాపరిషత్ డిగ్రీ, మరియు పి.జి. కళాశాల (అటానమస్) సమావేశ మందిరంలో నేషనల్ సైన్సుడే.. సైన్సు విభాగాల, అధ్యాపకులు మరియు విద్యార్థులు ఘనంగా నిర్వహించారు. ప్రార్థన అనంతరం సమీరా, హరీష్ స్వాగతం పలికి సర్ సి.వి.రామన్ ఘనతను వివరించారు. "సంపదరింగ్ ఇండియన్ యూత్ ఫర్ గ్లోబల్ లీడరిప్ ఇన్ సైన్సు అండ్ ఇన్నోవేషన్ వికసిత్ భారత్ అనే లక్ష్యంతో ఈ కార్యక్రమం నిర్వహించబడినది. ఆచార్య కె.యస్. బోస్, కళాశాల ప్రిన్సిపాల్, శ్రీ డి గిరిధర్, డైరక్టరు, యు.జి- కోర్సులు 'నేషనల్ సైన్సు డే' విద్యార్థులలొని శాస్త్రీయ దృక్పథాన్ని అవిష్కరించేలా ఘనంగా నిర్వహిస్తున్న సైన్సు విభాగం అధ్యాపకులకు అభినందించారు. శ్రీయుతులు డి. దక్షిణామూర్తిగారు ఇతర కళాశాలలనుండి వచ్చిన విద్యారులను, వారితో పాటు వచ్చిన అధ్యాపకులను అభినందించారు. ఆచార్య ప్రగడ రాజ గణపతిగారు జీవిని నభ్యులు యువతరాన్ని చూస్తే తన విద్యార్థి దశ గుర్తుకువస్తుందని ఇందులో కొందరైన మంచి శాస్త్రవేత్తలుగా దేశానికి సేవ చేయాల నార్రు. డి.ఎ.యస్. కామేశ్వరరావు. జవిని నభ్యులు, మాట్లాడుతూ కుంభమేళాలు శాస్త్రీయసాంకేతిక నైపుణ్యాలను వివరించారు. ఆచార్య వి.యస్.ఆర్. ప్రసాద్ శాస్త్ర విషయాలను చర్చిస్తూ, ఆలోచనశక్తికి పదును పెట్టుకొని అద్భుత అవిష్కరణలలో సుస్థిర అభివృద్ధి నేటి యవతరం సాధించాలన్నారు.

ఈ కార్య క్రమానికి సమతా కాలేజ ప్రిజమ్ కళాశాలి. సెయింట్ జోసెఫ్ డిగ్రీకళాశాల నుండి అధ్యాపకులు విద్యార్థులను తీసుకొనివచ్చారు. ఈ సందర్భంగా విద్యార్థుల మైండ్ గేమ్స్, పజితశాల్వింగ్, స్మార్ట్ క్విజ్ ఇత్యాదులు ఏర్పాటు చేసారు.

ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆచార్య యస్. శ్రీనివాసరావుగారు, ఫిజిక్స్ విభాగం అధిపతి, ఆంధ్రవిశ్వ విద్యాలయం నుండి విచ్చేసి విద్యారులు శాస్త్రీయ దృక్పథం పెంపొందించుకొని సుస్థిర అభివృద్ధికి బాటలు వేస్తూ వికసిత్ భారత్ దిశగా యువతరం పయనించాలని సందేశం అందించారు. విద్యార్థులనుండి గోవింద్ వందన సమర్పణలో నేషనల్ సైన్సు డేముగిసింది.

VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : T.Sirisha , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press Door No. 9-3-16, Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345, 9346363839, 9160190123
Hyderabad (Sai Ganesh) : Cell : 9030841841, Parawada (satyanarayana): Cell: 77804 33919, Srikakulam : Cell: 70321 98574, Office (Raghunath) : 7013785256, Arilova (D.Venkatesh) : 94937 77970.
Maddilapalem (G.Raamakrishna) : 99084 24231, Anakapalli (M.Krishna Rao) : 63023 75539, Chintapalli (Srinivas) : 94923 40861.
Bheemunipatnam (B.Appalareddy) : 98662 78981, Srikakulam (Ramarao) : 70321 98574, Pithaapuram (staalin) : 94912 23264,

గమనిక : ఇక్కడ ఇవ్వబడిన పేర్లు కలిగిన వారిని మాత్రమే విశాఖ సమాచారమ్ దినపత్రికకు విలేఖరులుగా గుర్తించవలెను. ఇక్కడ పేరు లేకుండా ఎవరైనా విశాఖ సమాచారమ్ ప్రతినిధిగా చెబితే నమ్మవద్దు.